teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 205 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 22 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5


Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాల ముహూర్తం ఫిక్స్

### డిసెంబర్ 2వ వారంలో శీతాకాల సమావేశాలు

హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో అసెంబ్లీ సమావేశాల ముహూర్తం ఫిక్స్ అయింది. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ రెండవ వారలో జరగనున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి కావస్తుండగా ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి రాబోయే కాలంలో చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి అసెంబ్లీలో చర్చించడానికి సిద్ధం అవుతోంది. కాగా కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలు, ఆరు గ్యారంటీలపై నిలదీసేందుకు ప్రతిపక్షాలు సిద్ధం కానున్నాయి.






# పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం కసరత్తు

### జనవరిలో నిర్వహించేందుకు సన్నాహాలు

ఆలోపే ఆసరా పెంపు, రైతు భరోసా అమలుకు నిర్ణయం

స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా యాక్షన్ ప్లాన్




తెలంగాణ బ్యూరో, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): పంచాయతీ ఎన్నికలను జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఆ లోపు ఆరు గ్యారెంటీల్లో భాగంగా హామీ ఇచ్చిన ఆసరా పింఛన్లను రూ. 4 వేలకు పెంచాలని భావిస్తోంది. అదే విధంగా రైతు భరోసాను కర్షకుల ఖాతాల్లో జమ చేయనుందని తెలుస్తోంది. ఈ నెల 6 నుంచి ప్రారంభమైన కులగణ ఈ నెల 30తో ముగియనుంది. ఆ రిపోర్ట్ ఆధారంగా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేసి స్థానిక ఎన్నికలను నిర్వహించనుంది. గ్రామాల్లో భూ వివాదాలకు

మిగతా 2 లో

# నిమ్మకు నీరెత్తినట్లు

కాలుష్య కోరల నడుమ "బిట్స్ విద్యార్థులు" శీర్షికపై చర్యలు శూన్యం

ప్రమాదపు అంచుల్లో విద్యార్థులు..

స్పందించని అధికారులు

చుట్టూ పెట్రోల్ బంకులు, పంటలు, టింబర్ డిపోలే

భవిష్యత్ అనారోగ్యాల నుండి రక్షణకు చర్యలు తప్పనిసరి




హన్మకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో హుజురాబాద్ రోడ్ కి గల బిట్స్ పాఠశాల చుట్టూ ఉన్న ప్రమాదకర పరిస్తుతుల గురించి ఈ నెల 14న తీన్మార్ తెలుగు దినపత్రికలో ప్రధాన శీర్షిక ద్వారా వెలువడిన వార్తా కథనానికి జిల్లా కలెక్టర్ గానీ, సంబంధిత అధికారులు కానీ స్పందించకపోవడం, చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కల్పిస్తున్నది. అధికారులంతా ఇంతేనా.. ప్రమాదం జరిగితే కానీ లేదా నష్టం జరిగితే కానీ స్పందించరా.. అనే సందేహాలు కలుగుతున్నాయి.




– పరకాల, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్)

02



## గయానా అత్యున్నత పురస్కారంతో ప్రధాని మోదీకి సత్కారం

న్యూ ఢిల్లీ, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ తన దూరదృష్టితో కూడిన రాజనీతిజ్ఞత, ప్రపంచ వేదికపై అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను సమర్థించడం, ప్రపంచ సమాజానికి అసాధారణమైన సేవ మరియు భారతదేశం-గయానా సంబంధాలను

మిగతా 2 లో

# మూసీ ప్రక్షాళన ఒక వరం కావాలి


బుల్డోజర్లు ఎక్కించైనా ప్రాజెక్టును చేపడతాం

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం

### ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేస్తాం

హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి నదులను కబళిస్తే మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా

మిగతా 2 లో






## 8,047 మంది ట్రైనీ కానిస్టేబుళ్లకు శిక్షణ పూర్తి

### పోలీసు అకాడమీలో 4వ పాసింగ్ ఔట్ పరేడ్ విజయవంతం

హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుళ్ల తొమ్మిది నెలల శిక్షణ పూర్తి అయ్యింది. దీంతో తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో కానిస్టేబుళ్లకు 4వ పాసింగ్ ఔట్ పరేడ్ ను గురువారం నిర్వహించారు. ఏఆర్, సివిల్, ఎస్ ఏఆర్ సీపీఎల్, ఐటీ, సీ అండ్ పీటీవో విభాగాలకు చెందిన 8,047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుళ్ల శిక్షణ

మిగతా 2 లో




## గ్రూప్-2 అభ్యర్థులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ అప్డేట్

వచ్చే నెల 9న విడుదలకానున్న హాల్‌టికెట్లు

15, 16 తేదీల్లో రెండు సెషన్లలో పరీక్షలు

హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అప్డేట్ ఇచ్చింది. ఇప్పటికే పరీక్ష తేదీలను ప్రకటించిన టీజీపీఎస్సీ వచ్చే నెల 9న హాల్‌టికెట్లను విడుదల చేయనుంది. డిసెంబర్ 9 నుంచి

మిగతా 2 లో



## నవంబర్ 23 నుంచి మరోసారి కాళేశ్వరంపై విచారణ


### అధికారులతో సమావేశమైన చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్

హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం కమిషన్ విచారణలో స్పీడ్ పెంచింది. ఈ క్రమంలో గురువారం కాళేశ్వరం విచారణ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ హైదరాబాద్ కు వచ్చి సాయంత్రం అధికారులతో సమావేశమైనారు. నవంబర్ 23 నుంచి మరోసారి కాళేశ్వరంపై విచారణను ప్రారంభించనుంది. రెండు వారాల పాటు కమిషన్ విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. కమిషన్

మిగతా 2 లో

## ఈ నెల 29న బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా దీక్ష దివాస్

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటన



హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఈ నెల 29వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా దీక్ష దివాస్ కార్యక్రమం నిర్వహించను న్నారు. ఈ మేరకు గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్ష దివాస్‌ను ఘనంగా నిర్వహించాలని

మిగతా 2 లో

## మహబూబాబాద్‌లో గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్

ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

బీఆర్ఎస్ మహా ధర్నాలో 50 వేల మందికి నిరాకరణ

వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని కోర్ట్ స్పష్టం

.. వివరాలు 2లో






## డ్రగ్స్, గంజాయిని కట్టడికి నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్స్

యాంటీ నార్కొటిక్స్ డైరెక్టర్ పర్యవేక్షణలో కార్యక్రమాలు

డ్రగ్స్ ఫ్రీ స్టేట్ కై పోలీసుల దూకుడు

ఇప్పటికే వరంగల్లో నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

తెలంగాణ బ్యూరో, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సీఎంగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్కడిక్కడ మాదక ద్రవ్యాల సరఫరాలకు చెక్ పెడుతున్నారు. ఈ నేపథ్యంలోనే


మిగతా 2 లో

# నిమ్మకు నీరెత్తినట్లు










పరకాల, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో హుజురాబాద్ రోడ్ కి గల బిట్స్ పాఠశాల చుట్టూ ఉన్న ప్రమాదకర పరిస్తుతుల గురించి ఈ నెల 14న తీన్మార్ తెలుగు దినపత్రికలో ప్రధాన శీర్షిక ద్వారా వెలువడిన వార్తా కథనానికి జిల్లా కలెక్టర్ గానీ, సంబంధిత అధికారులు కానీ స్పందించకపోవడం, చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కల్పిస్తున్నది. అధికారులంతా ఇంతేనా.. ప్రమాదం జరిగితే కానీ లేదా నష్టం జరిగితే కానీ స్పందించరా.. అనే సందేహాలు కలుగుతున్నాయి. ఇట్టి పాఠశాల చుట్టూ పెట్రోల్ బంకులు, పంటలు, టింబర్ డిపోలు ఉండటం వల్ల విద్యార్థులు ప్రమాదపు అంచుల్లో ఉన్నారనేది పరిస్థితుల ద్వారా స్పష్టం అవుతున్నది. పాఠశాల చుట్టూ ఉన్న పెట్రోల్ బంకులు, రసాయనిక ఎరువుల, క్రిమి సంహారక మందుల స్ప్రే ఆదారిత పంటలు, టింబర్ డిపోలు వాటి వల్ల వెలువడే తుంపుర్లు, డస్ట్, చెడు వాసన.. అంతే కాక పక్కనే ఉన్న ప్రధాన రోడ్డుపై నిరంతరం వెళ్లే వాహనాల ద్వారా విలువడే ప్రమాదకర పొగ వల్ల విద్యార్థులు ప్రమాదంలో ఉన్నారు. ఈ పరిస్థితులు విద్యార్థుల ఆరోగ్యానికి, భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారాయి. ఇట్టి పరిస్థితుల గురించి, విద్యార్థుల రక్షణ గురించి తీన్మార్ తెలుగు దినపత్రిక స్పష్టంగా తెలియజేస్తూ వార్త కథనాన్ని ప్రచురించినప్పటికి కూడా ఇట్టి ప్రమాదకరమైన, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు స్పందించకపోవడం, చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తున్నది. విద్యార్థుల భవిష్యత్తు అనారోగ్యాల నుండి రక్షించడానికి తక్షణ చర్యలు తీసుకోవడం అవసరం. ఈ రకమైన పరిస్థితుల మధ్య పాఠశాల ఏర్పాటుకు సహకరించిన సంబంధిత అధికారుల నిర్లక్షానికి మరియు వ్యాపారమే ధ్యేయంగా వ్యవహరిస్తున్న పాఠశాల యాజమాన్యం పై ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి, విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.

## కోటి దీపోత్సవం కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్రపతి



హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న భక్తి టీవీ కోటి దీపోత్సవం కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. నిర్వాహకులు రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికారు. కోటి దీపోత్సవంలో దీప ప్రజ్వలన చేసిన రాష్ట్రపతి ముర్ము తొలి కార్తీక దీపాన్ని వెలిగించారు. పూరీ జగన్నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. కోటి దీపోత్సవంలో రాష్ట్రపతి వెంట కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి సీతక్కలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి రాష్ట్రపతి ముర్ము మాట్లాడారు. దీపాలతో ప్రతి కార్యక్రమాన్ని ప్రారంభించడం మన సంప్రదాయం కోటి దీపోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్తీక మాసంలో అందరూ శివున్ని కొలుస్తారని అసత్యంపై సత్యం గెలిచిన పండగ ఇది తెలుగు నేలపై కార్తీక మాసం వేళ కోటి దీపోత్సవం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అందరూ ఒక్కటై దీపాలు వెలిగించడం ఏకత్వాన్ని సూచిస్తుందని కోటి దీపోత్సవం నిర్వాహకులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు.

## 8,047 మంది ట్రైనీ కానిస్టేబుళ్లకు శిక్షణ పూర్తి




**మొదటి పేజీ తరువాయి**

విజయవంతమైనట్లు పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 21, 2024లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ మొదలైంది. తెలంగాణలో 19 ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో వీరు శిక్షణ తీసుకున్నారు. మొత్తం కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ ఇచ్చారు. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్డీపీఎస్ యాక్ట్, క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారిలో గ్రాడ్యుయేషన్ 5470, పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1361 కానిస్టేబుల్స్ చదివారు. ఇందులో టెక్నికల్ 1755, నాన్ టెక్నికల్ 5505, లా పూర్తి చేసుకున్న వారు 15 మంది ఉన్నారు. గురువారం పాసింగ్ ఔట్ పరేడ్ తర్వాత తెలంగాణ పౌరుల సేవలో 8,047 మంది కానిస్టేబుల్స్ ఉన్నారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీజీపీ జితేందర్, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం డీజీపీ జితేందర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో పోలీసు కీలకంగా ఉంటాడని తెలిపారు. పోలీసులు తమకు వచ్చిన ఒత్తిడిని తట్టుకొని సమాజంలో అసాంఘిక శక్తులపై పోరాడాలని అన్నారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంతో పటిష్టమైందన్నారు. ప్రతి ఒక్క పోలీసు సమాజం పట్ల బాధ్యతతో పని చేయాలని, అప్పుడే పోలీసు వృత్తికి న్యాయం చేసిన వారమవుతామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తాము ముందుంటామనే సంకేతాన్ని ఇస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు

**మొదటి పేజీ తరువాయి**

కారణమైన ధరణి నిర్వహణ బాధ్యతను కూడా ప్రభుత్వం కేంద్ర సర్కారు సంస్థ ఎన్ ఐసీకి అప్పగించింది. త్వరలో కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని అమలు చేయనుంది. ఈ మేరకు డిసెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లుకు అమోదం తెలుపనుంది. స్థానిక సంస్థల్లో పాగా వేసి రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల వరంగల్ లో జరిగిన సభలోనూ సీఎం రేవంత్ రెడ్డి ఇదే విషయాన్ని చెప్పారు. స్థానిక సంస్థల్లో పాగావేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. డిసెంబర్ చివరి వారంలో షెడ్యూల్ విడుదలవుతుందనే చర్చ సాగుతోంది. అయితే జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ ఇచ్చి సంక్రాంతి తర్వాత ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని సమాచారం. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించి అదే రోజు రాత్రి కల్లా ఫలితాలను ప్రకటించే అవకాశంంది.




## మూసీ "ప్రక్షాళన" ఒక వరం కావాలి

**మొదటి పేజీ తరువాయి**

మిగి లిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు, తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ట్విట్టర్‌లో(ఎక్స్)లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు.

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం**

కాగా మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపడతాం**

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే,

తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఓయులో ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

### ఈ నెల 25లోగా కళాశాలల్లో చెల్లించాలని సూచన

### ప్రకటన విడుదల చేసిన కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్

హైదరాబాద్ ఓయు, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి, మూడో సెమిస్టర్ మేకప్ పరీక్షా ఫీజును ఈ నెల 25వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 28వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.


## గయానా అత్యున్నత పురస్కారంతో ప్రధాని మోదీకి సత్కారం

**మొదటి పేజీ తరువాయి**



బలోపేతం చేయడంలో తన నిబద్ధత కోసం గయానా యొక్క అత్యున్నత జాతీయ పురస్కారం ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను గురువారం ప్రదానం చేశారు. గయానా స్టేట్ హౌస్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో, గయానా అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ఇర్ఫాన్ అలీ ఈ అవార్డును ప్రధానమంత్రికి అందజేశారు. ఈ గౌరవాన్ని భారత ప్రజలకు, ఇరు దేశాల ప్రజల మధ్య పాతుకుపోయిన చారిత్రక సంబంధాలకు మోదీ అంకితం చేశారు. భారత్-గయానా మధ్య స్నేహాన్ని మరింతగా పెంపొందించడం పట్ల భారతదేశం యొక్క నిరంతర నిబద్ధతకు తన రాష్ట్ర పర్యటన నిదర్శనమని ఆయన ఉద్ఘాటించారు. భారతదేశం-గయానా సంబంధాలు భాగస్వామ్య చరిత్ర, సాంస్కృతిక వారసత్వం మరియు రెండు దేశాల మధ్య లోతైన పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉన్నాయని ప్రధాన మంత్రి అన్నారు. ప్రతి రంగంలో గయానాతో భుజం భుజం కలిపి పనిచేయడానికి భారతదేశం కూడా సిద్ధంగా ఉందని మోదీ అన్నారు. ఇరు దేశాల సహకారం ద్వైపాక్షిక సంబంధాలకే కాకుండా మొత్తం ప్రపంచ దక్షిణాదికి కూడా ముఖ్యమైనదని ఆయన అన్నారు.

## నవంబర్ 23 నుంచి మరోసారి కాళేశ్వరంపై విచారణ



**మొదటి పేజీ తరువాయి**

గడువును డిసెంబర్ నెలాఖరు వరకు పొడిగించిన సంగతి తెలిసిందే. అనంతరం కమిషన్ విచారణ నివేదికను ప్రభుత్వానికి అందజేయనుంది. ఇప్పటికే రిటైర్డ్ ఇంజినీర్లను విచారించిన కాళేశ్వరం కమిషన్ విజిలెన్స్ ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారంగా ఇతర అంశాలపై విచారణ చేయనుంది. రిటైర్డ్ ఐఏఎస్ లు, ఐఏఎస్ ల విచారణ తర్వాత ఈ సారి ప్రజాప్రతినిధులను, గత ప్రభుత్వ పెద్దలను విచారించే అవకాశం ఉంది. అధికారుల విచారణ అనంతరం ప్రజాప్రతినిధులకు నోటీసులిచ్చి విచారించనుంది కమిషన్. ఈ క్రమంలోనే మాజీ సీఎం కేసీఆర్, గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ మినిస్టర్ గా ఉన్న హరీశ్ ను కూడా కమిషన్ విచారణ చేయనుందని తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్ విచారణలో పలుమార్లు కేసీఆర్, హరీశ్ రావు పేరు ప్రస్తావనకు వచ్చింది. అఫిడవిట్ల సమర్పించిన అధికారులు, ఇంజినీర్లు, అప్పటి సీఎం కేసీఆర్, ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు పేర్లను ప్రస్తావించారు. అయితే హరీశ్ రావు ఆదేశాల మేరకే చేశామంటూ చీఫ్ ఇంజినీర్ సుధాకర్ రెడ్డి కమిషన్ కు వివరించడంతో పాటు అఫిడవిట్ ను సైతం ఇచ్చారు. తన విచారణ సందర్భంగా సుధాకర్ రెడ్డి మూడు సార్లు హరీశ్ రావు పేరును ప్రస్తావించారు. దీంతో తనను కూడా విచారణకు పిలుస్తారని హరీశ్ రావు ఇప్పటికే ఫిక్స్ అయ్యారు. ఈ క్రమంలోనే గత మూడు రోజులుగా ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఇరిగేషన్ ఇంజినీర్లు, రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్లు, గతంలో విచారణకు హాజరైన వారితో హరీశ్ మంతనాలు జరిపారు. హరీశ్ విచారణ తర్వాతే తన ఎంక్వైరీ ఉంటుందని సన్నిహితులతో కేసీఆర్ చెబుతున్నట్టు సమాచారం. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలోనే కాళేశ్వరం ప్రాజెక్టుకు బీజం పడింది కాబట్టి ఒప్పందాలు, కాంట్రాక్టులు అన్నీ ఆయన హయాంలోనే జరిగాయి. ఇందులో హరీశ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని భావించిన కేసీఆర్ ఆయనను మంత్రిపదవి నుంచ తప్పించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ అంశాన్ని కూడా కమిషన్ ప్రశ్నించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## "మహబూబాబాద్‌లో" గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్

హైదరాబాద్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గిరిజన రైతు ధర్నాకు అనుమతించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది హైకోర్టు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే బీఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. మహబూబాబాద్‌లో గిరిజన రైతుల మహాధర్నాకు అనుమతి కోరుతూ బీఆర్ఎస్ పార్టీ పోలీసుల అనుమతి కోరింది. కానీ, పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించారు. తొలుత పోలీసులు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో బీఆర్ఎస్ ముఖ్యనేతలంతా జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. మహా ధర్నాకు అనుతి ఇచ్చే వరకు కదిలేది లేదని ప్రకటించారు. చివరకు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించారు బీఆర్ఎస్ నేతలు. వాదనలు విన్న ధర్మాసనం బీఆర్ఎస్ మహా ధర్నాకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆయన ఇదేం పాలన అంటూ సీఎం రేవంత్‌పై ఘాటైన విరమ్మలు చేశారు.




## డ్రగ్స్, గంజాయిని కట్టడికి నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్స్

**మొదటి పేజీ తరువాయి**

రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని కట్టడి చేయడానికి నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్స్ అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్లు సహా జిల్లాల్లోని అన్ని యూనిట్స్ లో ఈ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు చేయనున్నారు. లా అండ్ ఆర్డర్, సైబర్ క్రైమ్ పీఎస్ ల తరహాలోనే డ్రగ్స్ సహా ఇతర మాదకద్రవ్యాల కేసులను దర్యాప్తు చేయనున్నాయి. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ పర్యవేక్షణలో ఇందులో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ కి ఒక డీఎస్పీ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ గా వ్యవహరించనున్నారు. ఇందులో భాగంగానే వరంగల్ నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్ ని సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించిన విషయం తెలిసిందే. స్థానికంగా లా అండ్ ఆర్డర్ పోలీసులు రిజిస్టర్ చేసే కేసులను కూడా నార్కోటిక్స్ పీఎస్ కు బదిలీ చేస్తారు. ప్రతి పీఎస్ కు డీఎస్పీ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారు. నార్కొటిక్స్ పీఎస్ లో ఎన్డీపీఎస్ యాక్ట్ కింద నమోదు కాబడిన కేసులను కూడా వీరు దర్యాప్తు చేస్తారు. అలాగే స్థానికంగా లా అండ్ ఆర్డర్ పీఎస్ లో పనిచేస్తున్న సిబ్బందిని డిప్యూటేషన్ పై నియమించనున్నారు. గంజాయి, డ్రగ్స్ కేసుల దర్యాప్తులో ఉత్తమ పనితీరు కనబరిచిన పోలీసు సిబ్బందిని నార్కొటిక్స్ పీఎస్‌లో నియమించున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డ్రగ్ ఫ్రీ స్టేట్ గా మార్చేందుకు పోలీసులు దూకుడు పెంచారు. ఈ విషయంలో సామాన్యులైనా సెలబ్రెటీలు అయినా చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి హైదరాబాద్ కి మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్న పెడ్లర్ల తాట తీస్తున్నారు పోలీసులు. మహారాష్ట్ర, ఒడిషా బార్డర్ నుంచి గట్టిగా నిఘా పెట్టి సిటీలోకి గంజాయి రాకుండా నిర్మూలిస్తున్నారు. గతంలో గంజాయి, డ్రగ్స్ సప్లై చేసిన ముఠాలను విచారిస్తూ అలాంటివి మళ్లీ రిపీట్ కాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల డబ్బు సంపాదించే క్రమంలో గంజాయి, డ్రగ్స్ దందా గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారు. కానీ, ఎవరో ఒకరు ఈ వ్యవహారాలు లీక్ చేయడంతో పోలీసులకు అడ్డంగా బుక్ అవుతున్నారు. చాలా మంది డ్రగ్స్ వ్యాపారులు ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి సరురుకు స్లమ్ ఏరియాలు, ఇండస్ట్రీయల్ ఏరియాలను అడ్డగా చేసుకొని తాగేవారికి ఒక కోడ్ ఇస్తూ అమ్ముతున్నారు. దారుణమైన విషయం ఏంటంటే.. గంజాయి చాక్లెట్స్ అమ్ముతూ చిన్న పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారు. గుట్టు చప్పుడు కాకుండా తమ వ్యాపారాలు నిర్వహిస్తూ లక్షలు సంపాదిస్తున్నారు. మత్తుకు బానిసైనవారు తమ జీవితాలను కోల్పోతున్నారు. మీ చుట్టుపక్కల డ్రగ్స్, గంజాయి వ్యాపారలు జరుగుతున్నట్లు అనుమానాలు వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి బాధ్యత గల పౌరులుగా వ్యవహరించాలని అధికారులు కోరుతున్నారు.

## గ్రూప్-2 అభ్యర్థులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ అప్డేట్


**మొదటి పేజీ తరువాయి**

పరీక్ష జరిగే రోజు వరకు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. 15, 16 తేదీల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 783 గ్రూప్- 2 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 7, 8 తేదీల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే డీఎస్సీ, గ్రూప్-2 మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో పరీక్షలను వాయిదా పడ్డాయి. వేయాలని నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గ్రూప్-2 పరీక్షను వాయిదా వేసి డీఎస్సీని మాత్రం వాయిదా వేయలేదు. యథాతథంగా నిర్వహించారు. ఎంపికైనవారికి నియామకపత్రాలు కూడా అందించారు. ఇక గ్రూప్-2 ఉద్యోగాలకు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

**పరీక్షలు**

డిసెంబర్ 15- ఉదయం 10 నుంచి 12:30 వరకు పేపర్-1
డిసెంబర్ 15- మధ్యాహ్నం 3 నుంచి 5:30 వరకు పేపర్-2
డిసెంబర్ 16- ఉదయం 10 నుంచి 12:30 వరకు పేపర్-3
డిసెంబర్ 16- మధ్యాహ్నం 3 నుంచి 5:30 వరకు పేపర్-4

## ఈ నెల 29న బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా దీక్ష దివాస్



పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివాస్ నిలుస్తోందని తెలిపారు. 2009, నవంబర్ 29వ తేదీన భారత రాష్ట్ర సమితి (అప్పటి టీఆర్ఎస్) అధ్యక్షుడు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందన్నారు. దీక్షకు వెళ్లే ముందు తెలంగాణ వచ్చుడో - కేసీఆర్ సచ్చుడో అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండ వర్ణాల తెలంగాణ ప్రజలను ఏకం చేసిందని పేర్కొన్నారు. ఈ దీక్ష యావత్ భారత దేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, చరిత్రలో తొలిసారి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసి దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని పేర్కొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఢిల్లీ నగరానికి ఏమైంది...

ఢిల్లీ ప్రాణాపాయంగా మారింది. ఢిల్లీ నగరం ఇప్పుడు గ్యాస్ ఛాంబర్‌లో మగ్గిపోతుంది. అక్కడ ఒక గంట గాలి పీలిస్తే చాలు, వరుసగా పది సిగరేట్లు తాగినంత కిక్ వస్తుంది. దానితో పాటు క్యాన్సర్ కూడా ఖాయమవుతుంది. అదీ ఢిల్లీ పరిస్థితి! ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితికి 50 రెట్లు అధికంగా ఢిల్లీ కాలుష్యం ఆందోళన కలిగిస్తుంది.రాజధాని నగరంలో గంట గాలి పీలిస్తే మీ జీవితంలో ఒకరోజును బలిచ్చినట్టే లెక్క! దుప్పటిలా కప్పేసే పొగ మంచులో క్యాన్సర్ కణాలు కోకొల్లలుగా ఉన్నాయి. శ్వాస తీసుకుంటే విషయం తాగినంత ప్రమాదం. ఢిల్లీలో బతకడమే ఒక నరకంగా ఉందంటే నమ్ముతారా?! నమ్మక తప్పదు. ఎందుకంటే, ఢిల్లీలో నివశిస్తున్న ప్రతి ముగ్గురు పిల్లల్లో ఒకరికి ఆస్తమా, శ్వాసకోశ వ్యాధులున్నాయి. అంతెందుకు, ఇంకా పుట్టని బిడ్డకు కూడా ఢిల్లీ గాలి ప్రాణాంతకంగా మారుతోంది. పేరుకే రాజధాని నగరం, అక్కడ జీవితం చాలా ప్రమాదకరం.ప్రస్తుతం, నగరంలో రోడ్లన్నీ ఖాళీగా ఉన్నాయి. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దుంటూ సూచనలు వెళ్లాయి. స్కూళ్లు, కాలేజీలు, ఆఫీసులు చివరికి భారత అత్యున్నత న్యాయస్థానం కూడా తలుపులు మూసుకోవాల్సి వచ్చింది. అందరూ, అన్ని పనులూ ఇంటి దగ్గర నుండే! ఆన్ లైన్ క్లాసులు? వర్క్ ఫ్రమ్ హోమ్‌లు! పొరపాటున బయటకొస్తే.. గుండెల నిండా విషం నింపుకొని వెళ్లాల్సిందే! ఊపిరితిత్తుల్లో క్యాన్సర్ కట్టుకుపోవాల్సిందే! దేశ రాజధాని ఎందుకంత విషతుల్యంగా మారింది? ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయ్? అసలు, ప్రజలు ఎలా బతుకుతున్నారు? అందరి మైండ్‌లో ఇప్పుడు ఇవే ప్రశ్నలు.ప్రపంచంలోనే అత్యధిక వాయు కాలుష్యం ఉన్న నగరం భారత రాజధాని ఢిల్లీ. ఇక్కడ వాయు కాలుష్యం వల్ల ప్రజల ఆయుర్దాయం 10 ఏళ్ళు తగ్గిపోతోందని గతంలో పలు నివేదికలు కూడా వెల్లడించాయి. అయినా, ఢిల్లీ కాలుష్యంలో మార్పు రాలేదు సరికాదా.. నానాటికీ పెరుగుతూనే ఉంది. ఈ వాయుకాలుష్యం కారణంగా ఢిల్లీలో ప్రజారోగ్యం విషయంలో హెల్త్ ఎమర్జెన్సీ ఏర్పడింది. శ్వాసకోశ వ్యాధులతో వేలాది మంది రోగులు ఆస్పత్రుల బాటపడుతున్నారు.ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరితమైన గాలిని పీలుస్తూ అక్కడి ప్రజలు అల్లాడిపోతున్నారు. ప్రస్తుతం, రాజధాని ఢిల్లీ పూర్తిగా విషపూరిత పొగమంచుతో కప్పబడి, ఉక్కిరిబిక్కిరి అవుతోంది. న్యూ ఢిల్లీలో విషపూరిత ఖఠ 2.5 స్థాయి 247 మైక్రోగ్రాములు ఉంది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన 15 మైక్రోగ్రాముల కంటే చాలా చాలా ఎక్కువగా ఉంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రకారం, 500 గరిష్ట స్థాయితో అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ వాతారవణంలో ఢిల్లీ వాసుల్లో నిరంతరం దగ్గు, జలుబు, జ్వరం, శ్వాస ఇబ్బందులతో బాధపడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు.ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ఢిల్లీ శీతాకాలం ముప్పులో చిక్కుకుంది. అయితే, ఇది వరకూ ఎప్పుడూ లేనంత డేంజరస్‌గా ఈ పరిస్థితి ఉంది. నిజానికి, రాజధానిలో వాయు కాలుష్యం ఏడాది పొడవునా ఉన్నప్పటికీ శీతాకాలంలో చలితో పాటుగా మరింత విజృంభిస్తుంది. అందుకే, శీతాకాలం వచ్చిందంటే ఢిల్లీకి ప్రమాదం వచ్చినట్లే లెక్క.. చలితో పాటు వాయు కాలుష్యం రాజధాని నగరాన్ని చుట్టుముట్టేస్తుంది. పొగ మంచు ఊపిరాడకుండా చేస్తుంది. గ్యాస్ ఛాంబర్‌లో నగరం విలవిలా కొట్టుకుంటుంది. ప్రతీ ఏడాది ఢిల్లీకి ఇదే సమస్య. నవంబర్ నుండి జనవరి దాటే వరకూ ఢిల్లీ నివాసయోగ్యం కాదనే చెప్పాలి.ప్రపంచంలో అత్యంత పొల్యూటెడ్ నగరాల్లో అగ్ర స్థానంలో ఉన్న ఢిల్లీ ఈ రోజుల్లో తీవ్రమైన వాయు కాలుష్యంతో నిండిపోతుంది. పరిష్కరించే మార్గాలు ఎన్నున్నా.. అమలులో మాత్రం మీనమేషాలు లెక్కించే పరిస్థితి. ఢిల్లీని పాలిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ? ఆరోపణలు, ప్రత్యారోపణలతోనే కాలం వెళ్లదీస్తారు. అందుకే, శీతాకాలంలో ఢిల్లీ వాసులంతా సొంతగా తమ జాగ్రత్తలు తాము పాటించడానికి సిద్ధమవుతారు. ఇప్పుడు ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ చూస్తే ఇంత దారుణమైన వాతావరణంలో ప్రజలు బతుకుతున్నారా అని ఆశ్చర్యం వేస్తుంది.ప్రస్తుతం ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ అత్యంత ప్రమాదకరంగా ఉంది. మొన్న గాలి నాణ్యత పేలవంగా ఉంటే.. నిన్న ప్రమాదకరంగా.. ఈరోజు అత్యంత ప్రమాదకరంగా మారింది. ఇది సివియర్ ప్లస్ కేటగిరీని సూచిస్తుంది. ఇక ఇంతకుమించి ప్రమాదం ఏదైనా ఉందంటే అది ప్రాణాలు కోల్పోవడమే అనుకోవాలి. అవును, ఇందులో అతిగా చెబుతుంది ఏమీ లేదు. పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందంటే? అసలు, దేశ రాజధానిగా ఢిల్లీ ఉండటం అవసరమా? అని తాజాగా కాంగ్రెస్ నేత శశీథరూర్ ప్రభుత్వాలని ప్రశ్నించారు, ప్రస్తుతం ఢిల్లీ గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయిలో 500 మార్క్‌ను చేరుకోవడమే. నవంబర్ 19 ఉదయం, ఢిల్లీ రాజధాని ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 494గా నమోదైంది. దాదాపు ఢిల్లీలోని చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఉంది. ఈ సీజన్‌లో ఇదే అత్యధికం. ఇక్కడ అతి తక్కువగా ద్వారకలో 480 నమోదయ్యింది. 400 మార్కే డేంజరస్ కాగా.. అది దాటిందంటే ఎంత తీవ్రమైన ప్రభావం ఉంటుందో ఊహించొచ్చు. ఢిల్లీ వ్యాప్తంగా కాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో ప్రజలు కళ్ల మంటలు, దురద, గొంతు నొప్పితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఒక్కసారి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో ఎంత స్థాయిలో ఉంటే ఎలాంటి ప్రభావం ఉంటుందో చూద్దాం.. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అనేది బాహ్య గాలి నాణ్యత, ఆరోగ్యం గురించి సమాచారం ఇచ్చే ఈపీఏ సాధనంగా పరిగణిస్తారు. ఎయిర్ క్వాలిటీ 0 నుండి 5 ఉంటే అది ఆకుపచ్చ రంగంలో గాలి నాణ్యత బాగుందనీ.. వాయు కాలుష్యం తక్కువగా, ఎలాంటి ప్రమాదం లేకుండా ఉందని అర్థం. ఇక, 51 నుండి 100 ఎయిర్ క్వాలిటీ అంటే.. ఆమోదయోగ్యమైన గాలి నాణ్యతతో పసుపు రంగు. ఈ స్థాయిలో వాయు కాలుష్యం పడనివారికి మాత్రమే ప్రమాదం. ఇక, 101 నుండి 150 వరకూ ఉండే ఇండెక్స్‌లో శ్వాసకోస వ్యాధులతో బాధపడే వారికి మాత్రమే ఇబ్బంది ఉంటుంది.సామాన్య ప్రజానికం అనారోగ్యం పాలవడం తక్కువ. ఆ తర్వాత ఎరుపు రంగుకు మారే స్థాయి 151 నుండి 200 ఉన్న ఎయిర్ క్వాలిటీ.. ఈ స్థాయిలో సాధారణ ప్రజల్లో కొందరు ఆరోగ్య ప్రభావాలకు లోనవుతారు. ఇక, అనారోగ్యంతో బాధపడుతున్న వారిపై మరింత తీవ్రమైన ప్రభావం ఉంటుంది.

# ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేసేందుకు కంకణబద్ధం

**- ఇందిరా మహిళ శక్తి పథకంతో ఆర్థికాభివృద్ధి**
**- బీఆర్ఎస్ 7 లక్షల 50 వేల కోట్ల అప్పుల్లో ముంచి చిప్ప చేతికిచ్చిండ్రు**
**- మహిళలు మహిళ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- ధాన్యం కొనడం లేదని సిగ్గుగా అబద్ధాలుగా మాట్లాడిన హరీష్ రావు**
**- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**
**- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**





దేవరకద్ర ప్రతినిధి,నవంబర్21(తీన్మార్ న్యూస్)
ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను లక్షాధికారులుగా, కోటీశ్వరులుగా చేసేందుకు కంకణబద్ధులమై ఉన్నామని,ఇందిరా మహిళ శక్తి పథకంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా ఇందిరా మహిళాశక్తి విజయోత్సవ సంబరాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భం గా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. బీఆర్?ఎస్? పాలకుల నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న,గత బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని 7 లక్షల 50 వేల కోట్ల అప్పుల్లో ముంచి చిప్ప చేతికిచ్చిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు.తమ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ ప్రణాళిక ప్రకారం హామీలను నెరవేరుస్తోందన్నారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం మహిళ శక్తి పథకం ఆర్థిక చేయూతనందించి ప్రోత్సహిస్తుందన్నారు.మహిళలు మహిళ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు.మహిళా సంఘం సభ్యులు వ్యాపారాలు చేసి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం వినూత్న పథకాలను తీసుకువచ్చిందన్నారు.మహిళ ఇందిరా శక్తి పథకం'లో పెరటికోళ్ల పెంపకం,ఇందిరా డెయిరీ,మిల్క్‌పార్లర్లు,మహిళ క్యాంటీన్ తదితర పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. మహిళలు స్వయం సహాయక గ్రూపుల ద్వారా రుణాలు తీసుకుని వ్యాపార రంగంలో రాణించాలన్నారు.మహిళా సాధికారతలో భాగంగా మన ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యత, ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలను తమ ప్రభుత్వం ఐకేపీకి అప్పగించిందన్నారు. అంతేకాక ఔత్సాహిక మహిళలు తమ ఉత్పత్తులను అమ్ముకునేందుకు శిల్పారామంలో ప్రత్యేక స్టాల్ లను ఏర్పాటు చేశామని తెలియజేస్తూ మహిళా సంక్షేమమే తమ ప్రభుత్వ ధేయ్యామని తెలిపారు. అంతేకాక మహిళా సంఘాలకు ఐదేళ్ల కాలంలోనే రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. తెలంగాణలోని మహిళల ఎదుగుదలకు తమ ప్రభుత్వం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమైతేనే ఏ రాష్ట్రమైనా బాగుపడుతుందన్నారు.గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా కురుమూర్తి పుణ్యక్షేత్ర అభివృద్ధిని పట్టించుకోలేదని, మన పాలమూరు ముద్దుబిడ్డ కురుమూర్తి దేవస్థానం అభివృద్ధి గురించి ప్రస్తావిస్తే అడిగిన వెంటనే 110 కోట్లతో ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాక, దేవస్థానం వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారని తెలిపారు, నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు అడిగిన వెంటనే మంజూరు చేయడం జరిగిందని తెలిపారు, త్వరలో మహిళల పేరు మీద అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు. అనంతరం హరీష్ రావు పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి పై బురద చల్లేందుకు నెల్విడీ వద్ద రైతుల పేరుతో నలుగురు బిఆర్ఎస్ కార్యకర్తలను (బాల నాగన్న, లక్ష్మయ్య, శేషయ్య, శాంతమ్మ) సెట్ అప్ చేయించి, తమకు రుణమాఫీ జరగలేదని,తమ పండించిన ధాన్యాన్ని కొనడం లేదని సిగ్గుగా అబద్ధాలను మాట్లాడించారని, వాస్తవానికి నిన్న రైతుల పేరుతో మాట్లాడిన బాల నాగన్న కు 1లక్ష 64539 రూపాయలు, లక్ష్మయ్య కు 47790 రూపాయలు, శేషన్న కు 146091 శాంతమ్మ భర్త ఉన్య నాయక్ కు 1,70,717 రుణమాఫీ జరిగిందని వివరాలను బయటపెట్టారు. అంతేకాక వారు ధాన్యాన్ని ప్రైవేట్ మిల్లర్లకు అమ్ముకుని, ప్రభుత్వం ధాన్యం కొనడం లేదని ప్రభుత్వంపై బురద చల్లించారని అన్నారు.తదనంతరం మదనపురం మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి చెక్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జియంఆర్. ఈ కార్యక్రమంలో మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవ వేడుక

గణపురం, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల పరిధిలోని కర్కపల్లి గ్రామంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు పుట్ట తిరుపతి ముదిరాజ్ ల ఆదేశాల మేరకు ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవ వేడుకను మెపా జిల్లా సంయుక్త కార్యదర్శి సమ్మెట్ల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతనలో ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం కుల పెద్దలకు సన్మానం చేసి సీట్ల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్ కర్కపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈడ బోయిన వెంకన్న ఉపాధ్యక్షులు మేడారపు ఉపేందర్ ప్రధాన కార్యదర్శి సమ్మెట్ల కృష్ణ ముదిరాజ్ మెపా సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు ఆది ఉప్పలయ్య మేడారపు చిన్న నరసింహ ఈడ బోయిన నగేష్ గంగరబోయిన బాలరాజు బయ్య రమేష్ భయ్యా చిన్న వెంకన్న కుల



పెద్దలు మేడారపు రాములు ఆదిరాజు ఈడబోయిన రామచంద్రు గంగరబోయిన లింగయ్య కట్ల రాజ్ కుమార్ మేడారపు భద్రయ్య నరసింహ పూల బోయిన ప్రశాంత్ ఆది మహేష్ కట్ల నర్సింహ బాదర బోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహాలకు నివాళ్ళర్పించిన మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ



పరకాల, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): పరకాల మండలంలోని కామారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కీ. శే సిపతి చేరాలు, మరియు పరకాల మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో కీ.శే. దుబాసి మెట్టయ్య ల నిన్నటి రోజున అనారోగ్యంతో మరణించగా గురువారం వారి పార్థివదేహాలకు పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పూలమాలవేసి నివాళులర్పించి వారి అంత్యక్రియలో పాల్గొన్నారు. అలాగే ఇటీవల చనిపోయిన మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో రిటైర్డ్ మున్సిపల్ సిబ్బంది కీ.శే. ఒంటేరు లక్ష్మిల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఓదార్చారు పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి గారు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు చిన్న సారయ్య, ఏకు రాజు, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, మాజీ ఎంపిటిసి కొత్తపెల్లి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, సీనియర్ నాయకులు గూడెల్లి సదానందం, బొచ్చు మోహన్, యూత్ నాయకులు మచ్చ సుమన్, నాయకులు మునుగంటి విష్ణు, సోషల్ మీడియా ఇన్చార్జి రెండో వార్డ్ బొచ్చు జెమిని, మంద వెంకటేష్, చెరుపల్లి అరుణ్, మంద శ్యామ్ లు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతి ద్వారా వ్యవసాయం లాభసాటి

సూర్యాపేట, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): సస్యరక్షణ చర్యలు పాటించి నాణ్యమైన దిగుబడులు సాధించాలని సూర్యాపేట జిల్లా గడ్డిపల్లి కెవికె సస్యరక్షణ గృహ విజ్ఞాన శాస్త్రవేత్తలు డి అదర్స్, ఎన్ సుగంధి, అన్నారు. కే వి కే లో శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల ఎ జి బిఎస్సి విద్యార్థినీలు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం లో మండలంలోని గడ్డిపల్లి శ్రీమాతా అరవింద దేవాలయం ముందు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలు, గ్రామంలో ఉన్న వనరులపై విద్యార్థినిలు అధ్యయనం చేసి అనంతరం గ్రామ విశ్లేషణ పటం రూపొందించి గ్రామస్తులకు వివరించారు విత్తనాల ఎంపిక, వివిధ పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో మెరుగైన ఫలితాల కోసం ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్, ఎఫ్ఎస్‌సీఎస్ కార్యదర్శి సైదయ్య, కేవీకే ప్రోగ్రామ్ అసిస్టెంట్ డి. ఆదర్శ్ సస్య రక్షణ విభాగం,



ఎస్. సుగంధి గృహ విజ్ఞాన శాస్త్రం, కేవీకే ప్రోగ్రామ్ అసిస్టెంట్లు ఏ. నరేష్, ఎ. కిరణ్ మట్టి శాస్త్రం, గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదా, కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా నేడు 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు

**- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మరియు జిల్లా వ్యాప్తంగా నేడు 163 BNSS-2023 (144 సెక్షన్) అమలు. నలుగురు కంటే ఎక్కువ మంది గుమ్మిగూడి ఉండరాదు. పోలీస్ చట్టం అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం

**- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి**

జనగామ జిల్లా, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2025 క్యాంపెయిన్ ను అర్హులైన జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే 18 సంవత్సరాలు నిండిన వారు (లేదా) 01 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. అందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఫారం 6- కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి, ఫారం 7- జాబితాలో అభ్యంతరాలు తెలపడానికి, ఫారం 8- ఓటరు వివరాల్లో సవరణలు చేయడానికి (ఇంటి చిరునామా మార్పు, సవరణలు, కొత్త EPIC, దివ్యాంగులుగా గుర్తింపు మొదలైనవి). ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలు ఈ నెల 23,24 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ స్థాయి అధికారులు ఆయా పోలింగ్ బూత్ ల వద్ద అందుబాటులో ఉంటారని, ఓటరు వివరాలను సరిచేసుకోవడం (లేదా) కొత్త ఓటరుగా నమోదుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటరుగా నమోదు చేసుకునే మరిన్ని మార్గాలు voters.eci.gov.in వెబ్సైట్ ద్వారా (లేదా) Voter Helpline మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరుగా సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం



పెద్దవంగర: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. చిట్యాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మత్స్యకార సంఘం గ్రామ అధ్యక్షుడు పులుగుజ్జ శ్రీధర్ ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దాసరి శ్రీనివాస్ తో కలిసి మాట్లాడుతూ.. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. మత్స్యకారులకు ఉచితంగా చేపల పంపిణీ, సబ్సిడీతో పాటు వాహనాలు ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు నారబోయిన రమేష్, గుంటుక వెంకన్న, పాక యాకయ్య, పాక జగదీష్, పులుగుజ్జ వెంకన్న, దాసరి రాములు, చిన్న నారాయణ పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా చేపట్టాలి

**– జిల్లా వ్యాప్తంగా దాదాపు 100 శాతం ఇంటింటా సర్వే**

**– సర్వే డేటా ఎంట్రీ తీరును పరిశీలించి జిల్లా కలెక్టర్**

ములుగు జిల్లా, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా నమోదును ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా పక్కగా చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గల భవనంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఎంట్రీ నమోదుకు లాగిన్ ఇవ్వడం జరిగినదని, డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా పక్కాగా చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 100 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యూమనేటర్లకు ప్రజలు సహకరించారని సర్వే వేగవంతంగా పూర్తి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎం.పి. ఓ. రహీం, ఈ డి ఎం దేవేందర్, డేటా





ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మల్హర్లో ఘనంగా ప్రపంచం మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

**– ముదిరాజ్ మహాసభ యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్**

మల్హర్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవ వేడుకలలో తాడిచెర్ల ముదిరాజ్ కులస్తులు భారీ ఎత్తున ర్యాలీతో తరలివచ్చి జిల్లా యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ఆధ్వర్యంలో ర్యాలీతో జెండా ఆవిష్కరించడం జరిగినది. ముదిరాజ్ కులస్తులు అందరూ కలిసి కట్టుగా పనిచేస్తూ బిసి డి నుంచి ఏకు మార్చాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులు సత్త చాటుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు కారుపాకల శంకర్, ఆకుల నర్సింగం, ఆకుల పర్వతాలు, గోస్కుల లక్ష్మయ్య, తాడిచెర్ల సొసైటీ చైర్మన్ భువనగిరి ఓదెలు, మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు ముదిరాజ్, మండల యువత అధ్యక్షులు ఆకుల సతీష్, మండల ఉపాధ్యక్షులు కుంట సదానందం, ప్రచార కార్యదర్శి బోనగిరి లక్ష్మణ్, ముఖ్య సలహాదారు ఆకుల నరేష్, గ్రామ అధ్యక్షులు బొంతల శంకర్,



గ్రామ యూత్ అధ్యక్షులు ముద్రవేణి నితిన్, భూమయ్య, శీను, సదానందం, క్రాంతి కుమార్ సది శ్రావణ్ ప్రశాంత్ మహేష్, ఓంకారం, రాకేష్ ముదిరాజ్ కులస్తులు భారీ ఎత్తున తరలివచ్చారు.

# ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి ని ముబెన్ రైతులతో ముఖాముఖీ

రేగొండ, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం, రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంగంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిబాయి బంబానియా రైతులతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, రైతులు భూసారానికి అనుగుణంగా ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం సి డబ్ల్యూ సి (కేంద్ర సురక్షిత నిల్వ కేంద్రాలు)లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, ముఖ్యంగా కిసాన్ సమ్మాన్ నిధి గురించి వివరించారు. ఈ పథకం ద్వారా రైతులకు సంవత్సరంలో రెండు విడతలుగా ఆర్థిక సాయం అందుతుందని ఆమె తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని హామీ ఇచ్చారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం యాస్పిరేషనల్ బ్లాకులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. రైతులు సంఘటితంగా రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసుకుని వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించి ఆర్థికాభివృద్ధి సాదించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కార్యదర్శి ఖుష్బూ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు .

# మత్స్యకారుల దినోత్సవం సందర్బంగా ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ

**– ఏజెన్సీ ప్రాంత మత్స్యకారుల హక్కులకై పోరాడుదాం**

**– ముదిరాజ్ కులస్తులను బీసీ "డి"నుండి "ఏ" లోకి చేర్చాలి**

**– ఏజెన్సీ మత్స్యకారుల పిల్లలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి**



ఏటూరునాగారం, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఏటూరునాగారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈసందర్బంగా చిటమట రఘు మాట్లాడుతూ ఏజెన్సీ మత్స్య కారుల హక్కులకై పోరాడాలని గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్నా నీటి పై, చెరువుల పై హక్కు కల్పించాలని అన్నారు. ఇప్పటి ప్రభుత్వాలు మత్స్యకారుల జీవన విధానం పై దెబ్బ కొట్టుతున్నాయని చెరువులలో, గోదావరిలో చేపలు పట్టి రోడ్లపై చేపలు, పండ్లు, గడ్డలు అమ్ముకొని బ్రతుకుతున్నామని అన్నారు. ప్రభుత్వం వారిని అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయారు. దేశవ్యాప్తంగా మత్స్యకారులందరూ నవంబర్ 21 పండుగ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుదని మత్స్యకారుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టాలని మత్స్య అభివృద్ధిని పెంపొందించాలని మైదాన, ఏజెన్సీ ప్రాంతంలోని చెరువులు కుంటలను అభివృద్ధి పరచాలని ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలని తెలంగాణ మత్స్య శాఖకు 3000 కోట్ల నిధులు బడ్జెట్లో కేటాయించాలని జీవో ఎంఎస్ నెంబర్ 74 జీవో ఎంఎస్ నెంబర్ 98 జీవో ఎంఎస్ నెంబర్ 4 మొత్తం ఆరు %+ూ%లను అమలుపరుస్తూ చెరువు కుంటలు మత్స్య సంపదపై పూర్తి హక్కులు ముదిరాజులకు బెస్త లకు గంగపుత్రులకు మాత్రమే చట్టపరమైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ముదిరాజులను బిసి–డి నుంచి బీసీ "ఏ" కుమార్చాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి గారు కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ లో మొదటి అంశం బిసి రిజర్వేషన్ మీద మాట్లాడారు ముదిరాజుల స్థితిగతులు తెలిసినా రేవంత్ రెడ్డికి జనాభా దామాషా ప్రకారం మా వాటా మాకు కేటాయించగలరని కోరుతున్నాము చాప పిల్లల పంపిణీలో దళారి వ్యవస్థకు తావు లేకుండా వచ్చే సంవత్సరం ఏప్రిల్ మే మాసంలోనే సంఘాల అకౌంట్లోనే నగదు బదిలీ చేయాలని అప్పుడే మత్స్యకారులు అభివృద్ధి చెందే విధంగా ముందస్తుగా చేప పిల్లలు తెచ్చుకొని చెరువుల కుంటల్లో పోసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు భాస పుల్లయ్య ముదిరాజ్ ముదిరాజ్ కులాపెద్దలు నకిరబోయిన రమేష్ముదిరాజ్ , రాష్ట్ర మత్స్య శాఖ కార్యదర్శి చింతకింది రాజుముదిరాజ్, గీకురు లింగయ్య,ముదిరాజ్, చిటమట రమేష్, గాడిచర్ల సాంబయ్య, పల్లబోయిన మొగిలి, బండి శ్రీను ముదిరాజ్ ఉచిత ఐలయ్య నాగుల బాలకృష్ణ ఎద్దు శేఖర్, ఎద్దు జగదీష్, ఎద్దుకోటేష్ బాస రవి భాష జగ్గయ్య, ఎద్దు సత్యం, బాస శరత్ ముదిరాజ్, ఎద్దు సాయి చిటమట జయరాం, కేశ బోయిన వెంకన్న, నాకిరాబోయిన రాజకుమార్, గికూరు భాగ్య, గికూరు లింగమూర్తి, గికూరు అనిల్ 100 మంది ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సదుపాయాల కల్పనపై ఆదేశాలు**

రేగొండ, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): రేగొండ మండలంలోని రూపురెడ్డిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి, కొన్ని కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్నివిధమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రాల ఇంచార్జీలదేనని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు వస్తే సహించబోమని, ఏమైనా లోపాలు తలెత్తితే ఇంచార్జీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తేమ శాతం 17 వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే, ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాల్సిందిగా ఆదేశించారు. మిల్లులో జాప్యం జరగకుండా పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ రైతులతో



మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికార యంత్రాంగానికి సహకారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘం లో ఆరబోసిన ధాన్యం రాసులను పరిశీలించి, తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డిఎస్పీ సంపత్ రావు, రైతు సహకార సంగం చైర్మన్ బుచ్చిరెడ్డి, పిఏసీఎస్ సీఈఓ జగన్మోహన్, కొనుగోలు కేంద్రం ఇంచార్జి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జపం చేస్తు కాలమెల్లదీస్తున్న రేవంత్ రెడ్డి

**– పది నెలల కాలంలో పలుమార్లు విద్యార్థులు అస్వస్థతకు గురైతే పట్టింపేలేదు**

**– బండి శ్రీకాంత్, గుజ్జ రాజు బీఆర్ఎస్వి నాయకులు**

సిద్ధిపేట, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచిపోతున్న ప్రజాపాలన గాలికి వదిలి కేసీఆర్ జపం చేస్తున్న రేవంత్ రెడ్డి అని బి ఆర్ ఎస్ వి నాయకులు బండి శ్రీకాంత్ గుజ్జ రాజులు అన్నారు. గురువారం నాడు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారి క్యాంప్ కార్యాలయంలో టిఆర్ఎస్వి నాయకులు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి పిట్ల రాకేసులతో కలిసి గుజ్జరాజు బండి శ్రీకాంత్ లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అనుకోవడంలేదని ప్రభుత్వంలో ఉన్నట్లుగా మాట లేవని ముఖ్యమంత్రిని భావన మరిచిపోయి కేసీఆర్ జపం చేస్తూ కాలాన్ని వెల్లదీస్తూ పాలన కొనసాగిస్తున్నాడు తప్పితే విద్యార్థుల శ్రేయస్సు గాని ప్రజల శ్రేయస్సు గాని పట్టించుకోవడంలేదని 10



నెలలలో విద్యార్థులు అనేకసార్లు పలుచోట్ల ఆస్వాస్థకు గురైతే ఆ దిశగా ఆలోచన చేయకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సగం రుణమాఫీ చేసి టిఆర్ఎస్ కంటే గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఎలాంటి పని చేయకుండా అనేక రకాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని చెప్పుకునే ముఖ్యమంత్రి ఒక రేవంత్ రెడ్డి అని ప్రపంచంలో ఎక్కడ లింకిన ఇలాంటి ముఖ్యమంత్రి ఉండకూడని వారు ఏదేవ చేశారు.

# ఓటు నమోదుకు ఈనెల 23, 24 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. ee voters.eci.gov.in ద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు. ఓటరు ప్రత్యేక సవరణ కార్య హెల్ప్ లైన్ మొబైల్ యాప్లోనూ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంగం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 1.1.2025 నాటికి 18 సంవత్సరాల వయసు నిండుతున్న వారు ఫాం–6లో ఓటు నమోదుకు ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలిపేందుకు ఫాం–7, సవరణలు, నివాస గృహం మార్పు, కొత్త ఫోటో గుర్తింపు కార్డు, దివ్యాంగులుగా గుర్తించేందుకు ఫాం–8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 28 వరకు అందిన దరఖాస్తులను డిసెంబరు 24 నాటికి పరిష్కరిస్తారని అన్నారు. జనవరి, 2025 జనవరి 6న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. తుది జాబితాలో ఓటరుగా పేరు నమోదు కావాలంటే ఈనెల 28 దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు సార్వత్రిక ఇమినైజేషన్ పై శిక్షణ





వరంగల్ జిల్, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ అధ్యక్షత లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో నేడు వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు, సవరించిన సార్వత్రిక ఇమినైజేషన్ పై శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ నూతనంగా సవరించిన రొటీన్ ఇమినైజేషన్ లో వ్యాక్సిన్ ఇచ్చే రూట్స్ , డోసుల కొత్త వివరాల గురించి, వ్యాక్సిన్ నిలువల గురించి, కొత్తగా వచ్చిన యూవిన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ నిలువల కోసం ఉపయోగించే ఈ–విన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ ఇచ్చే ప్రదేశాలు ఎలా ఎంచుకోవడం ఒక మైక్రో ఆక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడం ఎలానో వివరించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవల గురించి వివరించే హ్యాండ్ బుక్స్ రిలీజ్ చేయడం జరిగినది. స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురహరి, డాక్టర్ అతుల్, డాక్టర్ జోత్స్న, దేవిడ్లు ఈ సవరించిన రోటిని ఇమినైజేషన్ పైన పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించినారు. ఈ కొత్త విధానము త్వరలో అమలు చేస్తామని జిల్లా ఇమ్మైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ వివరించినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ మోహన్ సింగ్, స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురారి, డాక్టర్ అతుల్, డాక్టర్ జ్యోత్స్న, దేవిడ్ వరంగల్ హనుమకొండ జిల్లాల వైద్యాధికారులు, సూపర్వైజర్స్, డెమో అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# పీహెచ్సిలో మెటర్నల్ చైల్డ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆకస్మిక సందర్శన

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): గురువారం మెటర్నల్ చైల్డ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో థియేటర్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రికార్డులను పరిశీలించి, ఆన్లైన్లో అప్డేట్ చేసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు కావలసిన ఆరోగ్య సేవలు అందించాలని, ట్యాగ్ ఫెసిలిటీసులకు పంపించాలని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న స్త్రీ వైద్య నిపుణురాలు చే పరీక్ష చేయించుకోవాలని, అవసరమైతే స్కానింగ్ కూడా తీయబడునని, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా మందుల స్టోర్ రూమ్ను, వార్డ్స్ ని, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో



దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చైతన్య, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, మరియు వైద్య సిబ్బంది సూపర్వైజర్ సుజాత, ఫార్మసిస్ట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష ఫీజు పేరుతో వేలాది రూపాయలు వసూల్లు

### ప్రైవేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి
### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్




హనుమకొండ, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఇంటర్ పరీక్ష ఫీజు పేరుతో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ ఫీజులను వసూలు చేస్తున్న హనుమకొండ నగరంలోని ప్రవేటు జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి గోపాల్ కు వినతి పత్రం అందజేశారు. ప్రైవేటు కాలేజీలు ఫీజు మొత్తం చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుకుంటామని, లేకుంటే తీసుకోమని విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్నారని, ఇప్పటికే 80శాతం ఫీజులు చెల్లించిన తల్లిదండ్రులను మొత్తం ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయడం సరైంది కాదని, విద్యా సంవత్సరానికి ముగింపుకు ఇంకా సమయం ఉన్న మొత్తం ఫీజులు కట్టాలని వేధించడం సరికాదని, గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంకా పంట చేతికి రాలేదని అమ్మిన పంటకు డబ్బులు రాకపోవడం వల్లే ఫీజులు చెల్లించలేకపోతున్నారని, ఇలాంటి పరిస్థితులను అర్థం చేసుకోకుండానే ప్రైవేటు కాలేజీలు ధనార్జన ధ్యేయంగా అవకాశాన్ని అదునుగా చేసుకొని ఫీజులు కట్టాలని వేధించడం మానుకోవాలని, పరీక్ష ఫీజు పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ, విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజీ పై, చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

# రిజర్వేషన్ల అంశంపై బహిరంగ విచారణ

హనుమకొండ, జిల్లా, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపు పేర్కొనే అంశంపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి బహిరంగ విచారణ చేపట్టినట్లు డెడికేటెడ్ బీసీ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపు పేర్కొనే అంశం పై ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ఇతర కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా డెడికేటెడ్ బీసీ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ బూసా వెంకటేశ్వర రావు, కార్యదర్శి, ఐఎఫ్ఎస్ అధికారి బి.సైదులు అభ్యర్థనలను స్వీకరించారు. వివిధ బీసీ కులసంఘాల ప్రతినిధులు తమ కులాలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని, రిజర్వేషన్ శాతం పెంపుతో రాజకీయాల్లో పోటీ చేసే అవకాశం తమ కులాలకు దక్కుతుందని, విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాల్లో తమకు సరైన ప్రాతినిధ్యం లభించడం లేదని రిజర్వేషన్ శాతాన్ని పెంచినట్లయితే తమ కులాలకు సరైన న్యాయం జరుగుతుందని, జనాభా దామాషా ప్రకారం తమ కులాలకు రిజర్వేషన్, ప్రభుత్వ అవకాశాలు కల్పించే విధంగా కమిషన్ ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి అమలయ్యేవిధంగా కృషి చేయాలని డెడికేటెడ్ బీసీ కమిషన్ ఛైర్మన్ వెంకటేశ్వర రావు కి విన్నవించారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ తెలంగాణ స్థానిక సంస్థలలో



వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ గుర్తింపు పేర్కొనే అంశంపై డెడికేటెడ్ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా బహిరంగ విచారణ చేపట్టామని పేర్కొన్నారు. ఈ బహిరంగ విచారణ లో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వివిధ బీసీ కులసంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించినట్లు చెప్పారు. ప్రజలు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యర్థనల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వివిధ కులసంఘాల నుండి డెడికేటెడ్ బీసీ కమిషన్ కు 105 అభ్యర్థనలు అందాయని అధికారులు వెల్లడించారు. ఈ బహిరంగ విచారణ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, బీసి సంక్షేమ శాఖ డీడీ రమేష్, బీసీ సంక్షేమ శాఖ హనుమకొండ డీడీ జి. రాం రెడ్డి, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగామ జిల్లాల బీసీ సంక్షేమ శాఖ అధికారులు పుష్పలత, నరసింహాస్వామి, రవీందర్ రెడ్డి, శైలజ, రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 23, 24 తేదీల్లో ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ఈనెల 23, 24 తేదీల్లో ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నవోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. ee voters.eci.gov.in ద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు. ఓటరు ప్రత్యేక సవరణ కార్య హెల్ప్ లైన్ మొబైల్ యాప్లోనూ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 01.01.2025 నాటికి 18 సంవత్సరాల వయసు నిండుతున్న వారు ఫాం-6లో ఓటు నమోదుకు ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలిపేందుకు ఫాం-7, సవరణలు, నివాస గృహం మార్పు, కొత్త ఫొటో గుర్తింపు కార్డు, దివ్యాంగులుగా గుర్తించేందుకు ఫాం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 28 వరకు అందిన దరఖాస్తులను డిసెంబరు 24 నాటికి పరిష్కరిస్తారని అన్నారు. 2025 జనవరి 6న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. తుది జాబితాలో ఓటరుగా పేరు నమోదు కావాలంటే ఈనెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలి

### ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి
### శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

సంగెం, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా సంగెం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గిరిజన బాలుర వసతి గృహాన్ని మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల తో పాటు వారి బృందం గురువారం సందర్శించారు. వసతి గృహాన్ని కలియ తిరిగి వారు పరిశీలించారు. సంగెం మండల కేంద్రానికి విచ్చేసిన మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల తో పాటు వారి బృందానికి మండల సమైక్య నాయకులు స్వాగతం పలుకి పుష్పగుచ్ఛం అందించి శాల్వా కప్పి సత్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని శాంతి మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా వారి కుటుంబాలు అభివృద్ధి చెందడమెకాక సామాజికాభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని అన్నారు. ఉన్న వనరులను ఉపయోగించుకొని మహిళల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అందుకు మహిళల భాగస్వామ్యం అవసరమని అన్నారు. సంగెం, గీసుకొండ మండలాలకు ఒకటి,



ఆత్మకూర్, దామెర మండలాలకు ఒకటి మహిళా ఆర్థిక సాధికారిక సెంటర్ కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ భాబుని అడిగిన వెంటనే ఆ శాఖా సీఈఓ సీతతో పాటు వారి టీం ను పంపి పరిశీలనకు రావడం పట్ల మంత్రి శ్రీధర్ బాబుకి ఎంఎల్ఏ కృతజ్ఞతలు తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల మాట్లాడుతూ మహిళలు ముందుకు వెళితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ తో పాటు ప్రభుత్వ పరంగా మహిళలకు అందిస్తున్న పథకాలను పట్ల మహిళలకు అవగాహన పెంచడంతోపాటు మార్కెటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విజన్ చాలా బాగుందని పట్టుదలతో పని చేసే మంచి నాయకుడు ఉండడం ఈ ప్రాంత మహిళల అదృష్టం అని అన్నారు.

# సర్వే వివరాలు పకడ్బందీగా ఆన్లైన్ చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఈ నెల 9 నుంచి చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో స్వీకరించిన కుటుంబాల వివరాలను అత్యంత పకడ్బందీగా ఆన్లైన్ లో నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై తగు సూచనలు చేశారు. జిల్లాలో సర్వే విజయవంతంగా జరుగుతుందని, అదే తరహాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఆన్లైన్ లో ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేసేందుకు చర్యలు చేపట్టబోతున్నామని చెప్పారు. ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు



అత్యంత కీలకంగా వ్యవహరించాలని చెప్పారు. కుటుంబాల వివరాలు అంశాల వారీగా ప్రత్యేక ఫార్మేట్ లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అంశాల వారీగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్లైన్ లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్ల పై ఉందని అన్నారు. ఒక్కొక్క ఆపరేటర్ కు నిర్దేశించిన కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్లైన్ లో వారి వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. వివరాలను ఆన్లైన్ నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఆన్లైన్ నమోదు ప్రక్రియ విషయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సంజీవరావు, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

# పీహెచ్సి పరిధిలోని నిమ్స్ వైద్య బృందము సందర్శన





ములుగు, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పరిధిలోని జంగాలపల్లి గ్రామాన్ని, నిమ్స్ వైద్య బృందము సందర్శించింది. మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని మరియు అవగాహన సదస్సును పరిశీలించి, వైద్య సిబ్బంది అందించిన, సేవలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక అక్కడికి వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నాటు వైద్యులను సంప్రదించి వైద్యము తీసుకొని ప్రాణాల మీదికి కొని తెచ్చుకోకూడదని, అవసరానికి మించి రెగ్యులర్గా పెయిన్ కిల్లర్ వాడకూడదని, అనారోగ్యము ఉన్నట్లయితే ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్లచే చికిత్స చేయించుకోవాలని సూచించారు. మూడు రోజు లు అందించిన సేవలు మరియు రక్త పరీక్షల రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందిని అభినందించారు. అటు తరువాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులను టీ హబ్ కేంద్రాన్ని మరియు రేడియోలోజి హబ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. పవన్ కుమార్ రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్. ప్రసాద్ ఇంచార్జ్ మాస్ మీడియా అధికారి సంపత్ జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు , ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు డాక్టర్ ప్రేమ్ సింగ్ డాక్టర్ నవ్యరాణి ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు సూపర్వైజర్ దేవేందర్ ల్యాబ్ టెక్నీషియన్లు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

### చెకుముకి సైన్స్ సంబురాలు 2024 పోస్టర్ ఆవిష్కరణ
### జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముకి టెస్ట్
### విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మార్వో, ఎంఈఓ





సూర్యాపేట, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబురాలు 2024 లలో భాగంగా సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం కేంద్రలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొత్తల పాలెం విద్యార్థులు ప్రధమ బహుమతి కేజీబీవి పాలక వీడు విద్యార్థినులు ద్వితీయ బహుమతి సాధించారు. తెలుసు మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రధమ బహుమతి సాధించగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాన్ పహాడ్ విద్యార్థులు ద్వితీయ బహుమతి ప్రైవేట్ పాఠశాలల విభాగంలో డెక్కన్ హైస్కూల్ ప్రధమ బహుమతి సాధించారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు పాలక వీడు మండల ఇన్చార్జి తహసిల్దార్ కమలాకర్ 2000 రూపాయల విలువైన బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. మానవ జీవితంతో సైన్స్ విడదీయలేని విధంగా ముడి పడి ఉందన్నారు. నేటి యుగంలో మనం గడిపే జీవితం ఎంతో ఆధునిక సౌకర్యాలతో కూడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి తహశీల్దార్ కమలాకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొత్తలపాలెం ప్రధానోపాధ్యాయులు యం. సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీరాం రెడ్డి, స్వప్న, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, రహమత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
### - రేపల్లివాడ జిమ్మింగ్ మిల్లు అకస్మిక తనిఖీ

తాండూర్: తమ పంటలను అమ్మకానికి తెచ్చిన రైతులను వివిధ కారణాలు చెబుతూ ఇబ్బంది పెడితే సహించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం తాండూర్ మండలం పరిధిలోని రేపల్లె వాడలో గల శ్రీరామ, మహేశ్వరి పత్తి జిమ్మింగ్ మిల్లును అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిమ్మింగ్ మిల్లులోని రికార్డులను తనిఖీ చేసి అక్కడ సిబ్బంది ద్వారా పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అందించాల్సిన సేవలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికి ఉన్న సమస్యలను కలిగి తెలుసుకున్నారు. అక్కడి రైతులు చెప్పుకున్న పలు సమస్యలను నోట్ చేసుకొని, త్వరలోనే మీ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన రాకతో జిమ్మింగ్ మిల్లు సిబ్బంది, తాండూరు మండల అధికారులు పలువురు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. జిన్నింగ్ మిల్లు పర్యటన అనంతరం నేరుగా మండలంలోని తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఉన్న పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో కుమార్ దీపక్ పలువురికి సూచనలు చేస్తూ , సుతి మెత్తగా హెచ్చరికలు చేస్తూ ఆయన పర్యటన అధ్యంతం కొనసాగింది. ఊహించని కలెక్టర్ పర్యటన ముగియడంతో అటు అధికారులు, ఇటు జిన్నింగ్ మిల్లు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# భావి భారత పౌరుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

- సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- బిఆర్ఎస్ నేత రాపోలు నవీన్ కుమార్



సూర్యాపేట, నవంబర్ 21 (తీన్మార్ న్యూస్): భావి భారత పౌరుల భవిష్యత్తుతో పాలకులు చెలగాటం ఆడవద్దని బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో సందర్శనకు వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబుకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల లోనూ కలుషిత ఆహారాన్ని భుజించడం వల్ల వందల సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురవుతున్నారని సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో ప్రభుత్వానికి ఎందుకు అంత అలసత్వమని ఆయన ప్రశ్నించారు. గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటిఎన్నో సంఘటనలు జరిగాయని, ప్రభుత్వం విచారణకు ఆదేశించి చేతులు దులుపుకుంటుందని అందువల్ల ఇలాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ పునరావృతం అవుతున్నాయని దీనికి ఎక్కడో ఒక దగ్గర చెక్ పెట్టకపోతే విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని పిల్లలపై ఎంతో ఆశలు పెంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల పాఠశాలల్లోనూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలోనూ చేర్పిస్తున్నారని, కాబట్టి తల్లిదండ్రులను నమ్మకం వమ్ము కాకుండా ఉండాలంటే ప్రభుత్వం అన్ని గురుకుల మరియు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ల కు ప్రత్యేక అధికారులను నియమించి నిరంతరం పర్యవేక్షణలో ఉంచాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే అందుకు సంబంధించిన ఉద్యోగులను బర్తరఫ్ చేయాలని ఆయన తన వినతి పత్రంలో డిమాండ్ చేశారు.

# ఇంటి పన్నులు 100% వసూలు చేయాలి

## మంథని డివిజన్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్

కమాన్ పూర్: రామగిరి మండలంలో ఇంటి పన్నులు నల్ల పన్నులు 100 శాతం వసూలు చేయాలని మంథని డివిజన్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కోరారు. రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ లో మంథని డివిజనల్ పంచాయతీ అధికారి(డీ. ఎల్.పీ.ఓ) కొమ్మెర.సతీష్ కుమార్ పర్యటించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు.గ్రామంలో జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేశారు. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని సెగ్రేషన్ షెడ్ లో సెగ్రిగేష ను ప్రక్రియ జరిగి, వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని అన్నారు. ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్ ను అమ్మి అట్టి డబ్బులు గ్రామపంచాయతీ ఖాతా లో జమ చేయవలని సూచించారు. ఇంటి పన్ను వసూలు నవంబర్ 30, 2024 లోపు 100% పూర్తిచేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయవలసినదిగా ఆదేశించినారు. ట్రేడ్ లైసెన్సులు ఈరోజు రెన్యువల్ చేయమని ఆదేశించినారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు అయిన ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేయించడం తదితర పనులను నిరంతరం జరగాలని ఆదేశించినారు. అనంతరం గ్రామం లో జరుగుతున్నట్లువంటి ఇంటింటి కుటుంబ సర్వే ను సందర్శించారు.



ఈరోజుతో సర్వే పూర్తి చేయాలని, సర్వే చేసిన ఫారం లను మండల పంచాయతీ కార్యాలయం లో అందజేయాలని ఆదేశించారు..తదుపరి గ్రామ పంచాయతీలోని కస్తూరిభా పాఠశాలను సందర్శించి, విద్యార్థుల మంచి,చేడులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు తగు సూచనలు జారీ చేసారు. ఈయన వెంట ఎంపీఓ దేవకొండ.ఉమేష్, సెక్రటరీ భూక్య ప్రేమలత,కారోబార్ పెరుమాండ్ల.అభి ఉన్నారు.

# సర్వే చేయించుకోని వారు హెల్ప్ లైన్ ను వినియోగించుకోవాలి

జయశంకర్ భూపాలపల్లి: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో ఇప్పటి వరకు సర్వే చేయబడని కుటుంబాలు తమ వివరాలను నమోదు చేయించుకునేందుకు హెల్ప్ లైన్ నంబర్ 8978180036 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల సముదాయంలోని 23వ బ్లాకులో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూక్యా కవిత, కుమార్ నివాసాల్లో సర్వే కార్యకలాపాలను పరిశీలించి, సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ కార్తీక్ నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు.

**సర్వే వివరాలు**

23వ బ్లాకు పరిధిలో మొత్తం 208 ఇండ్లు ఉండగా, ఇప్పటి వరకు 180 ఇండ్ల సర్వే పూర్తయిందని ఎన్యూమరేటర్ వివరించారు. రానున్న రెండు రోజుల్లో మిగిలిన ఇండ్ల సర్వే పూర్తి చేయాలి అని కలెక్టర్ సూచించారు. సర్వే నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ కలెక్టర్ ఎన్యూమరేటర్ కార్తీక్‌ను అభినందించారు. నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం... 23వ బ్లాకు పరిధిలో నీటి సమస్యలపై



స్థానికులు చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ స్పందించారు. నీటి నిల్వ ట్యాంక్ పరిశీలించి, సరఫరా కోసం మోటారును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని గుర్తించామని, విద్యుత్ అధికారులతో చర్చించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నోడల్ అధికారి సిద్ధార్థ, ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 50 గజాల్లో 4 అంతస్తుల భవనం... కూల్చేసిన హైడ్రా

హైదరాబాద్: హైదరాబాద్ గచ్చిబౌలిలోని సిద్ధిఖీనగర్ లో నాలుగంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. దీంతో అందులో నివసిస్తున్న వారు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మంగళవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. అతి తక్కువ స్థలం 50 గజాల్లో జీ+4, పెంట్ హౌస్ నిర్మాణం చేపట్టడమే భవనం పక్కకు ఒరగడానికి కారణమని అధికారులు చెబుతున్నారు. భవనం పక్కకు ఒరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.కొండాపూర్ డివిజన్ లోని సిద్ధిఖీనగర్‌లో ప్లాట్ నెంబర్ 1639లో 50 గజాల స్థలంలో వి.లక్ష్మణ్, స్వప్న దంపతులు హ్యాపీ రెసిడెన్సీ పేరుతో నాలుగు అంతస్తుల భవనం, పైన పెంట్ హౌస్ నిర్మించారు. మంగళవారం రాత్రి ఈ భవనం ఒక్కసారిగా పక్కకు ఒరగడం అందులో నివసిస్తున్న వారు భయాందోళన గురయ్యారు. భవనంలో దాదాపు 50 మంది నివసిస్తున్నారు. వారంతా ప్రాణభయంతో బయటకు పరుగు తీశారు. మూడో అంతస్తులో ఉంటున్న ఇక్బాల్ హుస్సేన్ అనే వ్యక్తి భయంతో పైనుంచి దూకడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. భవనం పక్క భారీ గుంతలు 50 గజాల స్థలంలో రెండేళ్ల కిందట గ్రౌండ్ ఫ్లోరు, నాలుగు అంతస్తుల్లో రెండేసి గదులు, పెంట్‌హౌస్‌లో ఒక గది చొప్పున నిర్మించారు. ఈ రూములతో స్థానికంగా ఉపాధి పొందుతున్న ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 50 మంది నివసిస్తున్నారు. మూడు రోజుల కిందట ఆ బిల్డింగ్ వెనుక భాగంలో మరో కొత్త భవనం నిర్మాణ పనులు మొదలయ్యాయి. మంగళవారం ఉదయం హ్యాపీ రెసిడెన్సీకి ఆనుకుని రెండు పిల్లర్లకు భారీ గుంతలు తవ్వారు. దీంతో రాత్రి 8.30 గంటల ప్రాంతంలో నాలుగంతస్తుల భవనం ఒక్కసారిగా గుంతల వైపునకు ఒరిగిపోయింది. భవనంలో నివసిస్తున్న వారు భయంతో బయటకు పరుగులు తీశారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, జీహెచ్ఎంసీ, విపత్తు నిర్వహణ అధికారులు, సిబ్బంది...హ్యాపీ రెసిడెన్సీతో పాటు దాని పక్కనున్న మరో రెండు బిల్డింగ్ లను ఖాళీ చేయించారు. వారందరినీ స్థానికంగా ఉన్న కమ్యూనిటీ హాలుకు తరలించారు. ఒరిగిన బిల్డింగ్ ను కూల్చివేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా 50 గజాల్లో ఆరు స్లాబులు వేయడం చూసి అధికారులు షాకయ్యారు. గదులు అగ్గిపెట్టేలను తలపిస్తున్నాయన్నారు. బిల్డింగ్ తొలిగించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# కార్యదర్శులు అప్పులపాలు..!!

హైదరాబాద్: పంచాయతీ కార్యదర్శులు అప్పుల పాలవుతున్నారు గ్రామ పంచాయతీలో పాలకవర్గాల కాలపరిమితి తీరడంతో నిర్వహణ భారమంతా పంచాయతీ కార్యదర్శులపైననే పడింది. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో 10 నెలలుగా కార్యదర్శులు అప్పులు తెచ్చి పనులు చేయిస్తున్నారు. ప్రధానంగా బ్లీచింగ్, వీధి దీపాలు, మోటార్ల మరమ్మతు, ట్రాక్టర్ డీజిల్ తదితర ఖర్చులను సొంతంగా భరించాల్సి వస్తుంది.

జిల్లాలో 844 పంచాయతీలు

జిల్లాలో 844 గ్రామ పంచాయతీలున్నాయి. పంచాయతీలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక నిధులు వచ్చాయి. ఎన్నికల ముందు నుంచే రాష్ట్ర నిధులు ఆగిపోయాయి. పంచాయతీల్లో చేపట్టాల్సిన అత్యవసర పనులకు సర్పంచ్‌లు అప్పులు తెచ్చి నిర్వహించారు. ఫిబ్రవరి 2వ తేదీతో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిపోయింది. ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. కొత్త ప్రభుత్వం ఇప్పటి వరకు పంచాయతీలకు పైసా నిధులు ఇవ్వలేదు. దీంతో అప్పుల పాలవుతున్నారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

రూ.25 కోట్ల వరకు ఖర్చు:

గ్రామ పంచాయతీల్లో అత్యవసరమైన పనులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వం చెబుతోంది. ప్రత్యేక అధికారులను నియమించింది కానీ పైసలు మాత్రం ఇవ్వడం లేదు.దీంతో పంచాయతీ కార్యదర్శులే గ్రామాల్లో పనులకు సొంతంగా డబ్బులు వెచ్చిస్తున్నారు. పది మాసాల నుంచి నిధులు రాకపోవడంతో వారంతా అప్పుల పాలవుతున్నారు. గతంలో సర్పంచ్‌లు ఉన్న సమయంలో అన్నీ వారే చూసుకునేవారు. ఇప్పుడు ఆ భారం కార్యదర్శులపై నే పడింది. చిన్న పంచాయతీల్లో అయితే రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు, పెద్ద పంచాయతీల్లో రూ.5 లక్షలు పెట్టుబడి పెట్టారు. ఇలా జిల్లాలో కార్యదర్శులు సుమారు రూ.25కోట్ల వరకు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. 10 నెలలుగా పంచాయతీలకు ఆగిన నిధులు, అత్యవసర పనులకు సొంతంగానే ఖర్చు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి వేడుకోలు నిధులు ఇవ్వాలని విన్నవించాం.పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేస్తున్నారు. నిధులు విడుదల చేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్, డీపీఓ, పంచాయతీ అధికారికి తమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించాం. ప్రభుత్వం కూడా త్వరలోనే నిధులు ఇస్తానని సంఘ నేతలకు హామీ ఇచ్చింది. త్వరగా ఇవ్వాలని కోరుతున్నారు..

# బీసీల సమరభేరి సభను విజయవంతం చేయండి

- కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ ముదిరాజ్
- బీసీల సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల: బిసి కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని బీసీల సమరభేరి సభను విజయవంతం చేయండని బిసి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కౌండిన్య హాల్లో జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకట్ ముదిరాజ్ ఈనెల 25న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే బీసీల సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు,అన్ని కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బీసీల సమస్యలగురించిఏర్పాటుచేసిన సమరభేరి కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేయగలని, కోరారు.దేశంలో 70 శాతం కలిగిన బీసీలకు కేవలం 2000 కోట్ల బడ్జెట్ కేటాయించడం బీసీలను అలగదొక్కే కార్యక్రమంలో ఒక భాగం అన్నారు. 70 కోట్ల జనాభాకు కేంద్రంలో ఒక వెనుకబడిన తరగతుల మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు హైదరాబాదులో జరిగే ఈ సమరభేరి కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలోని అన్ని కుల సంఘాల ప్రజలు హాజరుకావాలని రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ ముదిరాజ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, టి.నందగోపాల్ చిగుర్ల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అవారిలత, కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కుగంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,దండుగుల వంశీ, జిల్లా మహిళా సంక్షేమ సంఘం సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి,కోటగిరి రాజేష్,చిలుక రాజలింగం,యూత్ కో-ఆర్డినేటర్ హృషి కేష్,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి



జయశంకర్ భూపాలపల్లి: తేమ శాతం 17 ఉంటే ఎలాంటి జాప్యానికి తావులేకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, మార్కెటింగ్, సహకార, వ్యవసాయ, పిఏసీఎస్ సీఈఓలతో కొనుగోలు కేంద్రాలు రిజిస్ట్రేషన్, ట్యాబ్ లో నమోదులు, కొనుగోలు ప్రక్రియ, కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు నిర్వహణ, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు, పరికరాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యము పూర్తిగా ఆరబెట్టిన తరువాత తేమ శాతం కచ్చితంగా ఉన్న ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయొద్దని సూచించారు. రైతులు కల్లాల వద్దనే అరబెట్టి తేమ శాతం వచ్చిన తరువాత కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. విక్రయాలకు వచ్చే రైతులు పట్టాదారు పాసు బుక్కు, ఆధార్, బ్యాంక్ పాసుబుక్కు వెంట తెచ్చుకో వాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు, మాయిచ్చర్ మీటర్లు, టార్పాలిన్లు, గన్నీలు, డిజిటల్ గ్రీన్ క్యామ్ బర్లు, కాంటాలు, హస్క్ రిమోవర్స్, ట్యాబ్ ఉండాలని తెలిపారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రంలో 7 రకాల రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాల్సి ఉందని అన్నారు. రైతులకు నీడ, మంచినీరు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు వేరువేరుగా ఉండాలని, కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యానికి ఎస్ అనే అక్షరంతో ఎరుపు రంగు గుర్తు పెట్టాలని, దొడ్డు రకానికి ఆకుపచ్చ గుర్తు పెట్టాలని సూచించారు. నాణ్యత ఉన్న ధాన్యం కొనుగోలులో ఏదేని జాప్యం జరిగి రైతులు ఇబ్బంది పడితే కేంద్రం ఇంచార్జిలను భాద్యులను చేసి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల సంస్థ డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాల్య నాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, పిఏసీఎస్ సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో పాముకాటు, ఎలుక కాట్లు, కుక్క కాట్లు సాధారణమయ్యాయి

హైదరాబాద్: నల్గొండ జిల్లాలో పాము కాటుకు గురై మరో గురుకుల విద్యార్థి ఆసుపత్రి పాలైన వార్త తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్ పాలనలో బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన పిల్లలు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రుల్లో చేరుతుండడం సిగ్గుచేటు. గురుకులాల్లో కుక్కకాట్లు, ఎలుక కాట్లు, పాము కాట్లు సాధారణంగా మారడం దురదృష్టకరం. విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలు తన వద్దనే ఉన్నా ముఖ్యమంత్రి ఏనాడు సమీక్ష చేయడు. పురుగులన్నం తినలేక విద్యార్థులు ఆకలితో అలమటించినా పట్టించుకోడు.. టీచర్లు కావాలంటూ విద్యార్థులు రోడ్డెక్కినా పట్టించుకోడు.. ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినా పట్టించుకోడు. పాముకాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులతో ఆసుపత్రుల పాలైనా పట్టించుకోడు.. మీ 11నెలల కాలంలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.. ఇప్పటికైనా కళ్ళు తెరవండి అని ఎన్నిసార్లు మొత్తుకున్నా పట్టించుకోడు. రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం ఖరీదు 42 మంది విద్యార్థుల ప్రాణాలు పోయాయి. విద్యాశాఖ ప్రక్షాళన అంటూ ప్రగల్భాలు పలకడం కాదు రేవంత్ రెడ్డి! గురుకులాల్లో కనీస సౌకర్యాలు కల్పించి, విద్యాబోధన జరిగేలా చూడండి. అభం శుభం తెలియని చిన్నారుల ప్రాణాలు కాపాడండని అన్నారు.

# ప్రేమ, పెళ్లి... హత్య

హైదరాబాద్: హైదరాబాద్‌లో కలకలం సృష్టించిన ఇన్ స్టాగ్రామ్ బాలిక హత్య కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన బాలికను ప్రేమ పేరుతో నమ్మించి, పెళ్లి పేరుతో వంచించి..పెళ్లి చేసుకున్న గంటల వ్యవధిలోనే బాలికను హత్య చేశాడో దుర్మార్గుడు. పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. రూములోనే దండలు మార్చుకుని ఫొటోలు తీసి బాలికను పెళ్లి చేసుకున్నట్లు... నిందితుడు చింటూ అలియాస్ విఘ్నేష్ బాలిక తల్లిదండ్రులు, పోలీసులను తప్పుదోవపట్టించేందుకు ప్రయత్నించాడు. పోలీసుల విచారణలో చిన్నచిన్న దొంగతనాల కేసుల్లో చింటూ జైలుకెళ్లినట్లు తెలిసింది.మియాపూర్ టీఎన్‌నగర్‌కు చెందిన 17 ఏళ్ల బాలిక... ఇంటర్ పూర్తి చేసి ఇంట్లోనే ఉంటుంది. ఇటీవల ఇన్ స్టాగ్రామ్ లో ఉప్పుగూడకు చెందిన బ్యాండ్ వాయించే విఘ్నేశ్ (చింటూ)తో బాలికకు పరిచయం ఏర్పడింది. ముందు స్నేహంగా మొదలైన వీరి పరిచయం ఆ తర్వాత ప్రేమగా మారింది. చింటూ మాయమాటలు నమ్మి గత నెల 20న బాలిక ఇల్లు వదిలి వెళ్లిపోయింది. చింటూ, బాలికను తీసుకుని మీర్‌పేటకు చెందిన తన స్నేహితుడు సాకేత్, ఛత్రానాకలోని హనుమాన్ నగర్‌లో ఉ ఒడటంతో అక్కడికి వెళ్లాడు. సాకేత్‌కు వివాహం అవ్వడంతో...వారు కూడా చిన్న ఇంట్లో ఉండడంతో ఇబ్బంది పడ్డారు. ఆ తర్వాత నలుగురూ కలిసి మీర్‌పేటలోని శ్రీదత్తనగర్‌లో కాస్త పెద్ద ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఇంట్లోంచి వచ్చేసిన బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి తాను స్నేహితులతో కలిసి ఉంటున్నానని కట్టుకథ అల్లింది. కొన్ని రోజులు బాగానే గడిచింది. బాలికని పెళ్లి చేసుకుంటానని నమ్మించి చింటూ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు.

రూములోనే పెళ్లి, స్నేహితులకు ఫొటోలు

నవంబర్ 8న పెళ్లి చేసుకుంటానని బాలికను నమ్మించిన చింటూ పుస్తెలతాడు, పూలదండలు తెచ్చాడు. అద్దె ఇంట్లోనే బాలికకు తాళి కట్టి దండలు మార్చుకుని పెళ్లైపోయినట్లు ఫొటోలు తీసి అందర్నీ నమ్మించేందుకు వారికి ఫొటోలు పంపాడు. ఇన్‌స్టాగ్రామ్‌తోపాటు బాలిక కుటుంబ సభ్యులు, తన స్నేహితులకు పెళ్లి ఫొటోలు పంపాడు. బాలిక ఇన్‌స్టాలో మరొకరితో మాట్లాడుతుందని అనుమానంతో చింటూ ఈ నెల 8న బాలికతో గొడవ పడ్డాడు. పెళ్లి చేసుకుంటే అనుమానం రాదని, ముందు ఆ తంతు కానిచ్చి ఆపై బాలిక మర్డర్ కు ప్లాన్ చేశాడు.తన స్నేహితుడు, అతని భార్య బయటకు వెళ్లిన సమయంలో బాలికతో గొడవపడ్డాడు. ఈ గొడవలో బాలికను గోడకేసి కొట్టి హత్య చేశాడు. పెళ్లి చేసుకున్న గంటల వ్యవధిలోనే బాలికను హత్య చేశాడు చింటూ. ఆ తర్వాత విషయాన్ని తన స్నేహితుడు, అతని భార్య చెప్పి శవాన్ని మాయం చేయాలని భావించాడు. చింటూ, తన స్నేహితుడు సాకేత్‌తో కలిసి తుక్కుగూడ సమీపంలోని ప్లాస్టిక్ వ్యర్థాల తుక్కులో బాలిక మృతదేహాన్ని పడేశారు.

నాటకానికి తెర

అయితే ఈ నెల 8న మధ్యాహ్నం బాలిక కుటుంబ సభ్యులకు ఫోన్ చేసిన చింటూ మీ కుమార్తె కనిపించడం లేదంటూ నాటకం మొదలుపెట్టాడు. ఆమె స్నేహితులకు ఫోన్ చేసి వారి దగ్గరకు వచ్చిందా అని విచారించాడు. ఈ నెల 8న చింటూ వాట్సాప్ కాల్స్ ఎక్కువ మాట్లాడడం, అదే రోజు బాలిక మిస్ కావడంతో అనుమానంతో పోలీసులు...అతడిని విచారించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో పరిచయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పడానికి ఈ ఘటన మరో ఉదాహరణ.

# ఖరీఫ్ పోయో... కనీసం రబీకి అయినా అందేనా ?

నల్గొండ: రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ దాదాపు ముగిసినట్టే. ఇప్పటికే ఖరీఫ్ వరి ధాన్యం మార్కెట్ ను ముంచెత్తుతోంది. వరి ధాన్యం కొనుగోళ్ల గురించి సర్కారు చెబుతున్న మాటలకు, క్షేత్ర స్థాయిలో మిల్లర్ల వ్యవహార శైలికి ఏ మాత్రం పొంతన లేదు.పండించిన పంటను గిట్టుబాటు ధరకు విక్రయించుకోడానికి అష్టకష్టాలు పడుతున్న తెలంగాణ అన్నదాత.. రబీ సీజన్ కు సిద్ధమవుతున్నాడు. ఖరీఫ్‌లో సాయం అందని రైతాంగానికి ప్రభుత్వం కనీసం రబీ సీజన్ లోనైనా రైతులకు సాగు పెట్టుబడుల కోసం అందించే ఆర్థిక సాయం ' రైతు భరోసా ' కు నిధులు విడుదల చేస్తుందా..? రైతుల ఖాతాల్లో సొమ్ము జమ అవుతుందా..? అన్న అనుమానాలు అన్నదాతల నుంచి వ్యక్తమవుతున్నాయి.గత ఏడాది డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, తమ ఎన్నికల హామీల్లో ప్రధానమైనదిగా పేర్కొన్న రైతు భరోసా ( బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధం) కింద సాయమే చేయలేదు. గత ప్రభుత్వం రైతు బంధు కింద ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు వ్యవసాయ సీజన్లకు కలపికి ఎకరాకు రూ.10వేలు పెట్టుబడి సాయంగా అందించింది.ఈ మొత్తాన్ని ఎకరాకు రూ.7500 చొప్పున ఏటా ఎకరాకు రూ.15,000 పంటల పెట్టుబడుల కోసం అందిస్తామని పథకం పేరును మార్చి రైతు భరోసా అంటూ హామీ ఇచ్చింది. మరో అడుగు ముందుకేసి కేవలం రైతులకే కాకుండా.. కౌలు రైతులకు కూడా సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. రైతులు, కౌలు రైతులకు మాత్రమే కాకుండా.. రైతు కూలీలకు ఏటా రూ.12వేల సాయం అందిస్తామని హామీలు గుప్పించింది.అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక రబీ, ఖరీఫ్ సీజన్లు ముగిసి ఇపుడు మరో రబీ సీజన్ ముంగిట ఉన్నారు. అధికారంలోకి వచ్చీ రాగానే నాటి రబీ లో గత ప్రభుత్వ మాదిరిగానే ఎకరాకు రూ.5వేల చొప్పున అందించింది. కానీ, ఖరీఫ్ లో పెట్టుబడి సాయం అందివ్వలేదు. రైతుల రుణమాఫీ చేసిన కారణంగా రైతు భరోసాను పక్కన పెటిందన్న విమర్శలు వ్యక్తం అయ్యాయి. కాగా, ప్రస్తుతం రైతులు రబీ (యాసంగి) పంటలకు సిద్ధమవుతున్న తరుణంలో రైతు భరోసాపై అన్నదాతల్లో ప్రశ్నలు మొదలయ్యాయి.తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి విధివిధానాలు రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఎలాంటి భూములకు సాయం చేయాలి..? సాగు యోగ్యమైన భూములు ఎన్ని ఉన్నాయి..? రైతుల సంఖ్య ఎంత..? పెట్టుబడి సాయం ఎవరెవరికి అందివ్వాలి..? అన్న అంశాలే ప్రధాన ఎజెండాగా మంత్రి వర్గ ఉప సంఘం పనిచేసింది.వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ పదేళ్ల పదవీ కాలంలో రైతు బంధు పథకాన్ని అమలు చేయడం మొదలు పెట్టాక 11 సార్లు రైతులు పెట్టుబడుల సాయం అందించింది. అయితే, గత ప్రభుత్వం సాగులో లేని భూములకు కూడా సాయం అందించింది. ఇలా పదకొండు విడతల్లో సాగులో లేని భూములకు అందించిన రైతు బంధు సాయం ఏకంగా రూ.25,672 కోట్ల రూపాయలు. ఇంత మొత్తాన్ని ఆదా చేసేందుకు సాగుబడిలోని భూములను మినహాయించేలా, పడావు భూములు, అధిక మొత్తం భూమి చేతుల్లో ఉన్న వారిని మినహాయించి అసలు సిసలు రైతులకే సాయం అందేలా నిర్ణయం తీసుకోవాలని మంత్రి వర్గ ఉప సంఘం సిఫారసు చేసినట్లు సమాచారం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తోంది. రబీ సీజన్ ముంగిట ఉన్న రైతుకు సర్కారు పదవీ కాలం ఏడాది పూర్తవుతున్న సందర్భంగానైనా కనికరిస్తుందా లేదా అన్న సంశయంలో రైతులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 157.43లక్షల ఎకరాల భూమి ఉంటే, 152.51లక్షల ఎకరాల్లో వివిధ రకాలైన పంటలు సాగవుతున్నట్టు ప్రభుత్వం లెక్క తేల్చింది. కాగా, ఈ భూమి అంతా 74.58 లక్షల మంది పట్టాదారుల చేతుల్లో ఉంది. వాస్తవానికి 90శాతం భూమి (56.11లక్షల ఎకరాలు) అయిదు ఎకరాల్లోపు పట్టాలు ఉన్నదే.అయిదు నుంచి పదెకరాల్లోపు 4.82లక్షల ఎకరాలు, పది నుంచి యాభై ఎకరాల మధ్య 1.17లక్షల ఎకరాల వరకు ఉంది. ఇపుడు రైతులు చేస్తున్న డిమాండ్ కూడా పదెకరాల్లోపు వ్యవసాయ భూములు ఉన్నవారి కన్నా రైతు భరోసా సాయం అందించాలనే కావడం గమనార్హం. రాష్ట్రం మొత్తంలో భూ కమతాలు ఉన్న వారిలో పది ఎకరాల వరకు ఉన్న వారు ఏకంగా 97.83 శాతం మంది. పదెకరాల వరకు భూములున్న వారికి సాయం అందిస్తే రూ.1385 కోట్ల బడ్జెట్ అవసరం అవుతుందని ప్రభుత్వం లెక్క తేల్చింది. కనీసం వీరికైనా రబీలో సాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# మహా పాదయాత్రను విజయవంతం చేయాలి



రాయపర్తి: ఈ నెల 27, 28 తేదీల్లో కరీంనగర్ నుంచి వేములవాడ వరకు నిర్వహించే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద మహా పాదయాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర ఎనలేనిది అని తెలిపారు. కష్ట నష్టాలకు ఓర్చి కేసుల పాలై ఆర్థికంగాను మానసికంగాను నష్టపోయిన ఉద్యమకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం బలిదానాలు చేసిన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని బాధపడ్డారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి పిలుపుమేరకు పాదయాత్రకు తెలంగాణ ఉద్యమకారులు, నిరుద్యోగులు, యువకులు, మేధావులు తరలిరావాలని కోరారు.

# కవిత రాజకీయాలకు గుడ్ బై యేనా...!

హైదరాబాద్: ఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కొన్ని నెలల నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆమె పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదు. కేవలం ఇంటికే పరిమితమయ్యారు. కల్వకుంట్ల కవిత దాదాపు పదేళ్ల పాటు తెలంగాణ రాజకీయాల్లో ఒక ఊపు ఊపారు. తొలిసారి ఎంపీగా గెలిచిన కవిత, తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయినా బీఆర్ఎస్ అధినేత ఆమెకు ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. దీంతో కల్వకుంట్ల కవిత తెలంగాణ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటారని అందరూ అంచనా వేశారు. కల్వకుంట్ల కుటుంబంలో కవితకు ఒక ప్రత్యేక స్థానం ఉంది.తెలంగాణ ఉద్యమం నుంచి కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్ కు చేదోడు వాదోడుగా ఉంటున్నారు. జాగృతి సంస్థ ను ఏర్పాటు చేసి కవిత తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. కల్వకుంట్ల కవిత ఒక దశలో తెలంగాణ మంత్రి వర్గంలో చేరతారని వార్తలు వచ్చినా అది సాధ్యపడలేదు. మూడో సారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా ఆమె మంత్రి పదవిని చేపడతారని అందరూ అంచనా వేశారు. కానీ మొన్నటి పార్లమెంటు ఎన్నికలకు కూడా కల్వకుంట్ల కవిత దూరంగా ఉ?న్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో అరెస్టయి కొన్ని నెలల పాటు జైలులో ఉండి వచ్చిన తర్వాత కవిత పూర్తిగా మారిపోయారు.కల్వకుంట్ల కవితను ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ, సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. తీహార్ జైలులో ఆమె కొన్ని నెలల పాటు ఉన్నారు. చివరకు ఈ ఏడాది ఆగస్టు నెలలో ఆమెకు బెయిల్ లభించింది. బెయిల్ లభించినప్పుడు కూడా బయటకు వచ్చిన కల్వకుంట్ల కవిత తన మద్దతుదారులతో తనను అన్యాయంగా అరెస్ట్ చేసిన బీజేపీ పై పోరాటం చేస్తానని జైలు బయట ప్రకటించారు. అయితే జైలు నుంచి బెయిల్ పై వచ్చిన తర్వాత కొంతకాలం విశ్రాంతి తీసుకుంటానని ప్రకటించారు. తన తండ్రి కేసీఆర్ ఫామ్ హౌస్ కు వెళ్లి పది రోజుల పాటు రెస్ట్ తీసుకున్నారు.అయితే జైలులో ఉన్నందున కల్వకుంట్ల కవిత ఆరోగ్యం కొంత క్షీణించిందని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె ఆసుపత్రిలో పరీక్షలు కూడా చేయించుకున్నారు. ఇక తర్వాత బతుకమ్మ పండగ కు కూడా కల్వకుంట్ల కవిత దూరంగా ఉన్నారు. అసలు కవిత రాజకీయాల్లో కొనసాగుతారా? లేదా? అన్న అనుమానం కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు సోదరుడు, తండ్రి రాజకీయాల్లో ఉండగా తాను ఎందుకు బయటకు రావడం అన్న ధోరణిలో ఆమె ఉన్నట్లు కనిపిస్తుంది. అందుకే కల్వకుంట్ల కవిత రాజకీయాలకు దూరంగా ఉన్నారని గులాబీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తిరిగి ఎన్నికల నాటికి ఆమె రాజకీయంగా యాక్టివ్ అవుతారని గులాబీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ ఇచ్చిన సలహాతోనే కవిత ఇంటికే పరిమితమయ్యారని మరికొందరు అంటున్నారు. మొత్తం మీద కవిత వాయిస్ మాత్రం తెలంగాణలో వినిపించడం లేదు. రాజకీయంగా ఆమె పెద్ద నిర్ణయమే తీసుకునే అవకాశాలున్నాయి.

# కాకరేపుతున్న లగచర్ల...

మహబూబ్ నగర్: తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారిన.. కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో కలెక్టర్ పై దాడి ఘటనలో రోజుకో కీలక విషయం చోటు చేసుకుంటుంది. ఓ వైపు విచారణ, అరెస్టుల పర్వం కొనసాగుతుండగా మరోవైపు లగచర్లలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు పర్యటిస్తున్నారు. ఇటీవల కలెక్టర్ పై దాడి కేసులో గిరిజనులను అరెస్టు చేశారని ఫిర్యాదులు వెల్లడంతో ఎస్టీ కమిషన్ లగచర్లలో పర్యటించింది. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జటోతు హుస్సేన్, డైరెక్టర్ పీకే రెడ్డి, అశోక్‌కుమార్ తదితరులు అంతకుముందు రోటిబండ తండాలో పర్యటించారు. గిరిజన సంఘాలు, గ్రామస్థులతో సమావేశమై వారి వెర్షన్ వింటున్నారు అధికారులు. అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారనే.. ఫిర్యాదు మేరకు పర్యటన చేపట్టారు. ఇకపై ఎలాంటి అరెస్టు చేయొద్దని కమిషన్ సభ్యులు చెప్పగా.. దాడిలో పాల్గొన్నవారినే అరెస్టు చేస్తున్నామని వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు.ఈ కేసులో పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డిపై వేటు పడింది. ఆయనను డీజీపీ ఆఫీసుకి అటాచ్ చేస్తూ.. ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలానే ఈ వ్యవహారంలో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది. ఆ గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రటరీ రాఘవేందర్ కీలక పాత్ర పోషించినట్టు ఆధారాలు దొరికాయి. లగచర్లకు చెందిన ఆయన? సంగయ్యపల్లిలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. గ్రామస్తులను, రైతులను రెచ్చగొట్టాడని.. అధికారులపై దాడికి సిద్ధంగా ఉండాలని ప్రేరేపించినట్టు ఆధారాలు సేకరించారు. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న రాఘవేందర్‌పై మరికొన్ని కేసులు నమోదు చేసే అవకాశం ఉందని చెప్తున్నారు. ఇక ఇప్పటికే లగచర్ల ఘటనలో 25 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.మరోవైపు ఈ దాడి ఘటనలో.. గ్రామస్థులు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు రాసిన లేఖ బయటపడింది. ఆ లేఖలో చర్చల కోసం అధికారులు వచ్చిన తరుణంలో.. అప్పటివరకు తమతో లేని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కలెక్టర్ డౌన్ డౌన్ అంటూ.. వారిని కొట్టండి అంటూ అరుస్తూ అధికారుల వైపు పరుగెత్తారని రాసుకొచ్చారు. కొందరు కావాలనే చేస్తున్నట్టుగా అనిపించిందని.. ఆ దాడికి గత పదినెలలుగా ఆందోళన చేస్తున్న రైతులకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇదంతా ఎవరో కావాలని చేసినట్లుగా.. సొంత లాభం కోసం చేసినట్లుగా అనిపించిందన్నారు.డిసెంబర్ 2023 నుంచి అందరం కలిసి శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్నామన్నారు గ్రామస్థులు. ఏ రోజు అధికారులపై దురుసుగా ప్రవర్తించలేదన్నారు. అధికారులు కూడా తమని ఎక్కడా బెదిరించలేదన్నారు. కలెక్టర్ కూడా ఒకసారి అందరితో మాట్లాడారు.. అందరి అభిప్రాయాలను సావధానంగా విని మళ్లీ మాట్లాడదామని చెప్పారని తెలిపారు. మళ్లీ లగచర్లలో సమావేశం పెట్టడానికి అధికారులు వస్తున్నట్టు తెలియగా.. తామంతా సమావేశం దగ్గరకు వెళ్లవద్దని నిర్ణయించుకొని ఊర్లోనే కూర్చున్నామని రాసుకొచ్చారు. ఆ సమయంలోనే మళ్లీ సమావేశం వద్దకు వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్టు లేఖలో పేర్కొన్నారు. మరోవైపు లగచర్ల దాడి కుట్రలో పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. కీలక నిందితుడు సురేష్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు,ఇప్పటికే 5 ప్రాంతాల నుంచి మకాం మార్చిన సురేష్ కోసం లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. ఘటనపై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి స్పందించారు. లగచర్లలో కలెక్టర్‌పై దాడి చేయించింది కేటీఆరే అని మంత్రి వ్యాఖ్యానించారు. దాడి చేయించిన వ్యక్తి ఢిల్లీలో ఏం చేస్తున్నాడని మంత్రి ప్రశ్నించారు. అమిత్‌షా రాత్రికి టైం ఇస్తే.. అరెస్టుకు అనుమతి ఇవ్వొద్దని కాళ్లు పట్టుకుంటాడని కోమటిరెడ్డి విమర్శించారు. నిందితుడు సురేష్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో మాట్లాడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందని తెలిపారు. చట్టప్రకారం ప్రతి ఒకరిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇక లగచర్లకు బయల్దేరిన బీజేపీ ఎంపీల బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మొయినాబాద్ వద్ద ఎంపీలు డీకే అరుణ, ఈటెల రాజేందర్, ఓం మహేశ్వర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. దాంతో పోలీసులకు బీజేపీ కేడర్‌కు మధ్య తోపులాట చోటుచేసుకుంది. మొత్తానికి పొలిటికల్ గా కాక రేపుతోన్న ఈ విషయంలో రానున్న రోజుల్లో ఏవేరేవరి పేర్లు బయటికి వస్తాయో అని సర్వత్రా చర్చ జరుగుతోంది.

# అమీనాపూర్ చెరువుపై హైడ్రా దృష్టి

మెదక్: సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువులోకి వ్యర్థ జలాలు చేరుతుండడంతో ఎఫ్టీఎల్ పరిధి 93 ఎకరాల నుంచి 460 ఎకరాలకు పెరిగింది. దీంతో చెరువు దిగువన ఉన్న సుమారు 5 వేల ప్లాట్లు నీట మునిగాయి. ఈ ప్లాట్లను హైడ్రా కమిషనర్ పరిశీలించారు.సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువులో భారీగా వ్యర్థ జలాలతో వచ్చి చేరుతున్నాయని, అందువలన చెరువు ఎఫ్టీఎల్ పరిధి పెరిగి వేలాది ప్లాట్లు నీటిలో మునిగిపోయాయంటున్నారు ప్లాట్లు కొనుగోలు చేసినవాళ్లు. పెద్ద చెరువు విస్తీర్ణం 93 ఎకరాలు అని రికార్డులలో నమోదు చేశారని, కానీ ఇప్పుడు నీరు సుమారుగా 460 ఎకరాలలో వ్యాప్తి చెందిందని అంటున్నారు. కాగా 1980, 1990 లలో చెరువు వెనుకగా భూములలో సుమారుగా 20 లేఔట్ లు చేయగా అక్కడ 5,000 ఫ్లాట్ లు కొనుగోలు చేశారు.చెరువులోకి వర్షపు నీటితో పాటు వ్యర్థ జలాలు వదలటంతో 93 ఎకరాలు ఉన్న చెరువు కాస్త ఇప్పుడు 460 ఎకరాలకు విస్తరించి, ఈ ప్లాట్లు అన్ని కూడా నీటిలో మునిగిపోయాయి. దీనికి కారణం ఇరిగేషన్ వారు చెరువు తూములు, అలుగులు మూసివేయడం వలన నీరు క్రమంగా పెరిగి కింద ఉన్న ఫ్లాట్ లను ఆక్రమించిందని ఆ ప్లాట్ల ఓనర్లు ఆరోపిస్తున్నారు. అక్కడ స్థలాలు కొన్న బాధితులు తమకు న్యాయం చేయాలని చాల కాలంగా అధికారులను వేడుకుంటున్నారు. కానీ నీటిపారుదల అధికారులు మాత్రం చెరువు, 460 ఎకరాలను మొత్తం ఈబఒ గా నిర్ధారించారు. తమ సమస్యను పరిస్కారం చేసుకోవడం కోసం, బాధితులందరు జేఏసీ ఏర్పాటు చేసుకున్నారు. కానీ బాధితుల ఆవేదనను అధికారులు పట్టించుకోకపోవడంతో, చివరికి వారంతా కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు.బాధితుల ఫిర్యాదుతో మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ అమీన్ పూర్ పెద్ద చెరువును సందర్శించారు. రంగనాథ్ తో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులు బాధితులతో కలిసి పెద్ద చెరువును పరిశీలించారు. అప్పట్లో తాము కష్టపడి పైసా పైసా కూడబెట్టుకొని ఈ స్థలాలను కొనుకున్నామని ఆవేదన వ్యక్తపరిచారు. చెరువు కింద 20 లేఔట్ లను సుమారు ఐదు వేల ప్లాట్లను కొనుగోలు చేశామని బాధితులు తెలిపారు. ఇప్పుడు తమ స్థలాలు చెరువులో మునిగిపోయాయని వారు రంగనాథ్ కు వివరించారు. కావున అధికారులు చెరువులో ఉన్న మురుగు నీటిని తొలగించాలని వారు కోరుతున్నారు. చెరువు విస్తీర్ణం 93 ఎకరాల వరకు నీటిని ఉంచి మిగతా స్థలాలను తమకు అప్పగించాలని బాధితులు కోరుతున్నారు. త్వరలో తాను అధికారులందరితో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి, నిజానిజాలు తెలుస్తానని రంగనాథ్ వారికి హామీ ఇచ్చారు.గత కొంతకాలంగా, స్తబ్దుగా ఉన్న హైడ్రా సోమవారం అమీన్ పూర్ పరిధిలో వందనాపురి కాలనీలోని 848 సర్వే నంబర్ లో రోడ్డును ఆక్రమించి కట్టిన ఇంటిని హైడ్రా అధికారులు కూల్చేశారు. రాజు అనే అతను, రోడ్డును ఆక్రమించి ఇల్లు కట్టారని ఆరోపణలు రావటంతో, అధికారులు విచారణ చేసి తన ఇల్లును కూల్చివేశారు.

# వణుకుతున్న హైదరాబాద్..

హైదరాబాద్: తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో 3 రోజులుగా చలి తీవ్రత పెరిగిపోయింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరం చలికి వణికిపోతోంది. ఉత్తర, దక్షిణ భాగ్యానగరంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.తెలంగాణలో ఉష్ణోగ్రతలు పడిపోయి.. చలి తీవ్రత పెరిగింది. 3 రోజులుగా తెలంగాణలో ఇదే పరిస్థితి ఉంది. ఇటు హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాజేంద్రనగర్‌లో 12.4, బీహెచ్ఈఎల్‌లో 12.8 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇబ్రహీంపట్నం శివార్లలో 11.4 నమోదైంది. ఉత్తర, దక్షిణ హైదరాబాద్ ఏరియాల్లో 13 నుంచి 15 డిగ్రీలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.ఇక కోర్ హైదరాబాద్ సిటీలో పరిస్థితి కాస్త మెరుగ్గా ఉంది. ఆయా ప్రాంతాల్లో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 8 రోజులు వాతావరణం ఇలానే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.అటు తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని చాలాచోట్ల 10 నుంచి 12 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతుందని.. చిన్న పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి నుండి పిల్లలను రక్షించడానికి పిల్లలను వెచ్చని దుస్తులు వేయాలని.. వీలైతే లూజ్ ఉన్న దుస్తులు పైనుంచి మరొకటి వేయాలని వైద్యులు సూచిస్తు?నారు. చిన్న పిల్లలకు జలుబు కాకుండా చూసుకోవాలని.. చలికాలంలో జలుబు అయితే తగ్గడం కష్టంగా ఉంటుందని చెబుతున్నారు. నవజాత శిశువు విశ్రాంతి తీసుకునేలా, శ్వాస సమస్యలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేస్తున్నారు.చలికాలంలో వృద్ధులు తమ ఆరోగ్యంపై మరింత దృష్టి సారించాలని వైద్యులు చెబుతున్నారు. జలుబు, దగ్గు, ఆస్తమా వంటి వ్యాధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే.. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు, హృద్రోగ సమస్యలు, ఇతరత్రా రోగాలకు గురయ్యే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. చల్లటి వాతావరణంలో కీళ్లనొప్పులు పెరుగుతాయని.. చలిలో వైరల్ ఫ్లూ ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని చెబుతున్నారు.చలికాలంలో వేడినీళ్లు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆవిరి పడుతూ శ్వాసనాళాలను శుభ్రం చేసుకోవాలంటున్నారు. పాలు, పప్పులు, కూరగాయలు వంటి పోషకాలు, విటమిన్- సి కలిగిన పండ్లు తీసుకోవాలంటున్నారు. వృద్ధులు ఎక్కువగా విశ్రాంతి తీసుకుంటూ.. తగినంత నిద్రపోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. తేలికపాటి నడక, వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

# కమలం..ఎవరిని రక్షణం

హైదరాబాద్: తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి పెద్ద చిక్కు వచ్చి పడింది. తమ రాజకీయం తాము చేస్తున్నా ఏదో ఒక పార్టీకి అంటగట్టేందుకు అటు కాంగ్రెస్ ఇటు బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయి. దీంతో తెలంగాణ బీజేపీకి పెద్ద చిక్కు వచ్చి పడింది. జైలుకు పోవాల్సిన రేవంత్ ను బీజేపీ కాపాడుతోందని కేటీఆర్ అంటున్నారు. అదే మాటను కాంగ్రెస్ అంటోంది. అవినీతి చేసి అడ్డంగా దొరికిన కేటీఆర్ గురించి ఆధారాలతో సహా గవర్నర్ ముందు పెట్టినా అరెస్టుకు పర్మిషన్ ఇవ్వడం లేదని కాంగ్రెస్ అంటోంది. ఈ ఇద్దరి ఆరోపణల మధ్య బీజేపీ నలిగిపోతోంది. ఫార్ములా ఈ రేసు విషయంలో రూ. 55 కోట్లు లెక్కా పత్రం లేకుండా విదేశీ కంపెనీకి తరలించారని ఏసీబీ కేసు పెట్టింది. ఈ కేసులో కేటీఆర్ విచారణకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ తెలంగాణ గవర్నర్‌కు లేఖ రాసింది. కానీ గవర్నర్ నుంచి ఇంత వరకూ పర్మిషన్ రాలేదు. కాంగ్రెస్ నేతలు గవర్నర్ ఏదో ఏసీబీకి పర్మిషన్ ఇచ్చి ఉంటే ఈ పాటికి అరెస్టు అయి ఉండేవారని కానీ ఆ పర్మిషన్ గవర్నర్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి బీజేపీ తో డీల్ కుదుర్చుకుని వచ్చారని అంటున్నారు. గవర్నర్ అనుమతి రాగానే చర్యలు తీసుకోవడం ఖాయమని సీఎం రేవంత్ కూడా ప్రకటించారు. కానీ గవర్నర్ వద్ద నుంచి ఇంకా సమాచారం లేదు. కేటీఆర్ ఇటీవల ఢిల్లీ వెళ్లారు. అమృత్ టెండర్ల మీద ఫిర్యాదు చేశారు. ఇక అరెస్టే మిగిలిందని అంటున్నారు . అవినీతి జరిగిపోయిందని కాబట్టి.. ఇక అరెస్టు చేయడం బీజేపీ బాధ్యత అని చేయడం లేదు కాబట్టి రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతున్నట్లేనని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేటీఆర్ నేరుగా ట్వీట్లు పెడుతున్నారు. మరో వైపు లగచర్ల ఘటన జరుగుతున్న సమయంలో కిషన్ రెడ్డి మూసి నిద్ర చేపట్టడాన్ని కూడా కేటీఆర్ తప్పు పడుతున్నారు. టాపిక్ డైవర్షన్ కోసం .. రేవంత్ కు సహకరిచేందుకు ఆయన మూసి నిద్ర చేపట్టారని.. రేవంత్ కోసం ఇలా చేస్తున్నారని..ఆయనను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. ఈ ఆరోపణలపై బీజేపీ తనను తాను డిఫెండ్ చేసుకోవడానికి తంటాల పడుతోంది. రెండు పార్టీలు కలిసి బీజేపీనే బ్లేమ్ చేస్తున్నాయి. బండి సంజయ్ లాంటి బీజేపీ నేతలు మాత్రం... నిరూపించాలని సవాళ్లు చేస్తున్నారు. రేవంత్, కేటీఆర్ మధ్య వ్యాపార సంబంధాలు ఉన్నాయని.. వారిద్దరూ ఇప్పుడు తెలంగాణకు ముఖ్యమంత్రులేనని బండి సంజయ్ అంటున్నారు. ఎవరికి వారు ఇలా మిగతా రెండు పార్టీలు కలిసిపోయాయని అంటున్నారు. కానీ హోరాహోరీగా కాంగ్రెస్ బీఆర్ఎస్ తలపడుతున్నట్లుగా కనిపిస్తున్నాయి కానీ ఎప్పట్లాగే బీజేపీ థర్డ్ పార్టీగా ఉండిపోతోంది.దాంతో నిజంగానే మేము ఇద్దర్నీ కాపాడుతున్నామా అని ఆ పార్టీ క్యాడర్ కూడా ముందూ వెనుకా చూసుకుంటున్నారు. బీజేపీకి పూర్తి స్థాయి అధ్యక్షుడు లేకపోవడం వల్ల ఆ పార్టీ పరిస్థితి ఇంకా ట్రాక్ మీదకు రాలేదు.

# భవిష్యత్ అవసరాల దృష్ట్యా 300 ఫీట్ల రోడ్

**- రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం: కేఎల్ఆర్**

**- ఫోర్త్ సిటీ.. మహేశ్వరం నియోజకవర్గ ప్రజల అదృష్టం**

మహేశ్వరం: విపక్షాలు అనవసరంగా రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం, ప్రకటనలు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో హైదరాబాద్ లో చిన్న రోడ్డు ఉన్నా సరిపోయేది.. ప్రస్తుతం మహానగరంగా మారటంతో రోడ్లు, డ్రెయినేజీ, ట్రాఫిక్ సమస్య పెరిగి ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. రాఖీఖీ వేసేటప్పుడు ఇదే విపక్షాల విమర్శలు... అంతా పెద్ద రోడ్డు ఎందుకని. కానీ నేడు ఓఆర్ఆర్ మీద వెళ్తున్న వెహికిల్స్ కు ఆ రింగ్ రోడ్డు కూడా సరిపోయే పరిస్థితి లేదని కిచ్చెన్నగారు చెప్పారు. అందుకే ఫోర్త్ సిటీకి భవిష్యత్ అవసరాల దృష్ట్యా 300 ఫీట్ల రోడ్డు వేసి దానిలోని మెట్రో రైలు మార్గం కూడా వేస్తామని కేఎల్ఆర్ వివరించారు.ఈ బృహత్ ప్రణాళిక వల్ల రైతులకు, ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతో మేలు, లాభం చేకూరుతుందని చెప్పారు.కావున ఓఆర్ఆర్ కు ఆర్ఆర్ఆర్ మధ్య ఫోర్త్ సిటీ మరో మహానగరం కానుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతన్నలు అధైర్యపడొద్దని.. సీఎం రేవంత్ రెడ్డి గారి కర్షక ప్రభుత్వంలో ఎలాంటి నష్టం, ఇబ్బందులు ఉండవని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు.

# ఆర్జి రీజియన్ డి గ్రేడ్ ఈపి ఆపరేటర్ల ఆవేదన

**ఆర్జీత్రీ, ఓసి టులో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన**
**---టోటల్ ఉత్పత్తిలో సింహభాగం మా శ్రమే**
**---ఈ స్ట్రక్చర్ సమావేశాల్లో బ్యాక్ డేట్ తో సీ గ్రేడ్ ఇవ్వాలి.**


ఓసి 2లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న డి గ్రేడ్ డంపర్ ఆపరేటర్లు

మంథని: :సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకత సాధించడంలో డంపర్ ఆపరేటర్లుగా రాత్రింబవళ్లు అహర్నిశలు శ్రమిస్తు , నాలుగేళ్లుగా సీ గ్రేడ్ ఇవ్వాలని కాళ్లు అరిగేలా తిరుగుతున్నప్పటికీ రామగుండం రీజియన్ డి గ్రేడ్ ఆపరేటర్లను పట్టించుకునే నాధుడే కరువయ్యారని డి గ్రేడ్ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆర్ జి త్రీ ఏరియాలోని ఓసీ టు గనిలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆపరేటర్లు తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం డి గ్రేడ్ ఆపరేటర్లు మాట్లాడుతూ సింగరేణి చరిత్రలోనే డీ గ్రేడ్ ఆపరేటర్లకు సీ గ్రేడ్ పొందడంలో ఇంతటి జాప్యం జరిగిన సందర్భాలు లేవని వారు స్పష్టం చేశారు. ప్రస్తుతం అనగా మొన్నటి సెప్టెంబర్ నుండి మేము బి గ్రేడ్ లో ఉండాల్సిన వాళ్ళము కానీ కనీసం సీ గ్రేడు రాక తీవ్రమైన అన్యాయానికి , శ్రమ దోపిడీకి గురవుతున్నామని వారు నిట్టూర్చారు. గత నాలుగేళ్లుగా కార్మిక సంఘాల చుట్టూ, యాజమాన్యం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నప్పటికీ రేపు, మాపు అంటూ తిప్పించుకుంటున్నారు తప్ప మాకు న్యాయం చేయడం లేదన్నారు. సంస్థ వ్యాపితంగా అన్ని ఏరియాలలో మాకంటే తర్వాత రిక్రూట్ అయిన వాళ్లకు నిర్దేశించిన సమయానికి సీ గ్రేడ్ ప్రమోషన్ వచ్చిందన్నారు.సింగరేణి నిర్దేశించిన టోటల్ ఉత్పత్తిలో సింహభాగం ఉత్పత్తినీ సాధిస్తున్నది రామగుండం రీజియన్ ఆపరేటర్లేనని,అలాంటి మాపైన సింగరేణి యాజమాన్యం ఎందుకు సవితి తల్లి ప్రేమను కనబరుస్తుందో అర్థం కావడం లేదన్నారు. గతంలో ఆలస్యమైన ఆపరేటర్లకు బ్యాక్ డేట్ తో సీ గ్రేడ్ ప్రమోషన్లు ఇచ్చినందున మాకు కూడా 2021 సెప్టెంబర్ మాసం నుండే సీ గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బ్యాక్ డేట్ తో సీ గ్రేడ్ ఇవ్వకుంటే భవిష్యత్తులో బి గ్రేడ్ కోసం మరిన్ని సంవత్సరాలు కాలయాపన జరిగి మరో మారు తీవ్రమైన నష్టానికి , అన్యాయానికి గురికావాల్సి వస్తుందని వారు స్పష్టం చేశారు. సింగరేణి యాజమాన్యం పైన, గుర్తింపు సంఘం పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రేపటి స్ట్రక్చర్ సమావేశాల్లో బ్యాక్ డేట్ తో సీ గ్రేడ్ ఇవ్వాలని మరో మారు వారు విజ్ఞప్తి చేశారు. అటుగ వచ్చిన గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్సి రెడ్డి, ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ మనోహర్ పాల్గొని ప్రసంగించగా ఈ కార్యక్రమంలో ఆపరేటర్ ప్రతినిధులు బుడిగే క్రాంతి కుమార్, పూజారి కిరణ్, చంద్రమౌళి, సంజీవ్, అజీజ్, శ్రీనివాసరావు, అశోక్, రాజశేఖర్, రాజకుమార్, షా, సత్తయ్య, రమేష్,రాజులు పాల్గొన్నారు.

# అదరగొట్టిన అమ్మాయిలు

**- ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్**
**- ఫైనల్లో చైనాపై గెలుపు**



రాజ్‌గిర్(బీహార్): భారత మహిళల హాకీ జట్టు ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీని మరోసారి ముద్దాడింది. బిహార్ స్పోర్ట్స్ యూనివర్సిటీ స్టేడియంలో బుధవారం జరిగిన ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారతజట్టు బుధవారం జరిగిన హోరాహోరీ ఫైనల్లో చైనాను 1-0తో ఓడించి వరుసగా రెండోసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. భారత్ తరఫున ఏకైక గోల్‌ను మూడో క్వార్టర్‌లో దీపిక కుమారి చేసింది. 31వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను దీపిక గోల్ చేసి జట్టుకు ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత ఇరుజట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. భారత్‌కు చైనా గట్టి పోటీ ఇచ్చింది. దాంతో తొలి రెండు క్వార్ట్స్‌లో ఇరుజట్లు గోల్స్ చేయలేకపోయాయి. అయితే, మూడో క్వార్టర్స్‌లో దీపికా గోల్ చేసి భారత్‌ను ఆధిత్యంలో వెళ్లేలా చేసింది. ఈ టోర్నీలో దీపికకు ఇది 11వ గోల కావడం విశేషం. గతేడాది రాంచీలో 2016లో సింగపూర్‌లో ఈ టైటిల్‌ను గెలుచుకున్న భారత జట్టు అద్భుతంగా సమన్వయం చేస్తూ చైనాను నిలువరించింది. తొలి అర్ధభాగంలో ఎలాంటి గోల్ చేయకపోయినా.. ద్వితీయార్థం తొలి నిమిషంలో దీపికా పెనాల్టీ కార్నర్‌లో గోల్ చేసి అభిమానుల్లో జోష్ నింపింది. మూడో క్వార్టర్‌లోనే భారత్‌కు ఆధిక్యాన్ని రెట్టింపు చేసే సువర్ణావకాశం లభించింది. అయితే 42వ నిమిషంలో పెనాల్టీ స్ట్రోక్‌లో దీపిక కొట్టిన షాట్‌ను చైనా గోల్‌కీపర్ కుడివైపు డైవ్ చేసి కాపాడింది. మూడో క్వార్టర్‌లో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించినా.. గోల్‌గా మలచలేకపోయారు. అయితే, మ్యాచ్ చివరలో మరోసారి భారత క్రీడాకారులు తడబడ్డారు. జపాన్‌తో జరిగిన సెమీఫైనల్స్‌లో 16 పెనాల్టీ కార్నర్‌లో ఒక్క దాన్ని కూడా గోల్స్‌గా మలచలేకపోయిన విషయం తెలిసిందే. ఫైనల్‌లో మొదటి 30 నిమిషాల్లోనూ నాలుగు పెనాల్టీ కార్నర్ వృథా అయ్యాయి. పెనాల్టీ కార్నర్‌లో గోల్ సాధించడం భారత్‌కు బలహీనంగా మారింది. ఈ టైటిల్‌ను భారత్ చేజిక్కించుకోవడం ఇది మూడోసారి. దక్షిణ కొరియా జట్టు కూడా గతంలో మూడుసార్లు విజేతగా నిలిచింది. మూడోస్థానం కోసం మలేషియాతో జరిగిన పోరులో జపాన్ జట్టు 4-1 గోల్స్‌తో గెలిచింది.

టైటిల్ విజేతగా నిలిచిన భారతజట్టు ఆటగాళ్లకు బీహార్ ప్రభుత్వం నగదు పురస్కారాన్ని ప్రకటించింది. ఒక్కో ప్లేయర్‌కు రూ. 3లక్షలు నగదు, సహాయ, ఇతర సిబ్బందికి రూ. 1.50లక్షలు చొప్పున అందజేయనున్నట్లు హాకీ ఇండియా(హెచ్‌ఐ)కు ఓ ప్రకటనలో తెలిపింది.

# ప్రయాణికుల సురక్షిత,భద్రత కోసం "అభయ యాప్ "

**- మహిళల పిల్లల రక్షణకు మరొక అడుగు ముందుకు వేసిన సిద్దిపేట పోలీసులు**
**- ప్రయాణికులకు ఆటోలో సురక్షితంగా ప్రయణిస్తున్నామనే నమ్మకం కలిగించాలి.**
**- సిద్దిపేట జిల్లాలోని ఆటోలకి అభయ అప్ అనుసంధానం**
**- ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలి**
**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

ప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆటో రిక్షాల సర్వీసెస్ వాహన యాజమాన్యం నుండి అవసరమైన డాక్యుమెంట్లు,సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసిన తర్వాత క్రోడీకరించిన సమాచారంను "అభయ యాప్" పై టాక్సీ సేఫ్ అప్ క్యూ ఆర్ కోడ్ రూపంలో తీసుకువచ్చి ఈరోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. సిద్దిపేట పట్టణ ఆటో డ్రైవర్లుఆటో డ్రైవర్లుకు అభయ ఖీఖీ కోడ్, పేపర్లు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణానికి చుట్టుపక్కల మండలాల నుండి ఇతర జిల్లాల నుండి అనునిత్యం వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది ప్రయాణికులు వస్తారని వారి రక్షణ దృష్ట్యా సిద్దిపేట పట్టణంలో ఈరోజు 1250 ఆటో అభయ యాప్ స్టిక్కరింగ్ చేయడం జరిగిందన్నారు. మిగతా ఆటోలకు త్వరలో పూర్తి చేయాలని అధికారు లకు సూచించారు. ఇల్లాలో ఉన్న ప్రతి ఆటోకు అభయ క్యూఆర్ కోడ్ తప్పకుండా అతికించాలని సూచించారు. మరియు పోలీస్ వారు అందించే "అభయ యాప్" "కోడ్ ఉన్న స్టిక్కర్ ను డ్రైవర్ వెనుక సీట్ కు ఏర్పాటు చేసుకోవాలని, ఆటో లో సురక్షితంగా ప్రయనిస్తున్నామనే నమ్మకం ప్రయాణికులకు కల్పించాల్సిన బాధ్యత డ్రైవర్ల పై ఉందని అన్నారు.ప్రయాణికులు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ఆసురక్షితంగా భావించే ఏదైనా పరిస్థితిని సంఘటనలను ఎదుర్కొన్నపుడు ఆటోకి ముద్రించిన "క్యూ అర్ కోడ్"ను స్కాన్ చేయాలని స్కాన్ చేయగానే వెంటనే డ్రైవర్ ఫోటో,వివరాలతో పాటుగా వాహనంకి సంబంధించిన వివరాలు వస్తాయి స్కాన్ చేసిన వ్యక్తి ఫోన్ నెంబర్ యాప్ లో ఎంట్రీ చేసి ట్రేస్ ద లొకేషన్ అని ఎంట్రీ చేయగానే వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్ట్స్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది ఆటోలో ఎక్కినప్పటి నుండి దిగేంతవరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుంది. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీపంలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకొని తగు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆటోలో ఎక్కిన మహిళలు ప్యాసింజర్లు ఆటో ఎక్కే ముందు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలి ఆటో డ్రైవర్ వివరాలు నెంబర్ తో యుక్తంగా వస్తాయి ఆటోలో ఏదైనా విలువైన వస్తువులు మరిచిపోతే వెంటనే ఆటోను ట్రేస్ అవుట్ చేసి అప్పగించడానికి వీలుంటుంది.గతంలో ఆటో డ్రైవర్ ఏదైనా పోలీస్ కేసులో ఇన్వాల్వ్మెంట్ అయి ఉంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే థిస్ ఆటో నాట్ సేఫ్ అనే రెడ్ సిగ్నల్ వస్తుంది ఇది ప్రయాణికులకు సేఫ్ జర్నీ చేయడానికి చాలా ఉపయోగపడుతుంది. ఆటో డ్రైవర్లు ఏదైనా నేరాలకు పాల్పడిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన సిసి కెమెరాల ద్వారా కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చుఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు.అదేవిదంగా ప్రయాణికులు వారు ప్రయాణిస్తున్న వాహనం కి రేటింగ్ కూడా ఇవ్వవచ్చు అన్నారు.ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు.

# బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో

**టీమిండియాదే ఆధిపత్యం**
**- బౌలింగ్ కోచ్ మోర్కెల్**



పెర్త్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా మరోసారి ఆధిపత్యం చెలాయించడం ఖాయమని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2018, 2020 సీజన్‌లలో టైటిళ్లు నెగ్గిన భారత్.. వరుసగా మూడోసారి టైటిల్‌ను చేజిక్కించుకొని హ్యాట్రిక్ కొడుతుందని వారు తెలిపారు. అలాగే టీమిండియా ఫ్టాస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నాయకత్వ సామర్థ్యంపై భారత జట్టు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ ప్రశంసల జల్లు కురిపించాడు. పెర్త్ వేదికగా జరిగే తొలిటెస్ట్‌కు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో లేని పక్షంలో జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ సిరీస్‌కు ఈ మిస్టరీ బౌలర్‌ను సెలెక్షన్ కమిటీ వైస్ కెప్టెన్‌గా నియమించింది. బుమ్రా గతంలో 2022లో ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్ట్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కూడా బుమ్రా వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆస్ట్రేలియాతో జరిగే ఐదు టెస్టుల సిరీస్‌లో యువ ఫాస్ట్ బౌలర్లకు బుమ్రా మార్గనిర్దేశం చేస్తాడని బౌలింగ్ కోచ్ మోర్కెల్ పేర్కొన్నారు.మీడియా సమావేశంలో మోర్కెల్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు.విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్ వంటి ఆటగాళ్లతో బుమ్రా సలహాలు అవసరమైన సలహాలు సూచనలు తీసుకోగలడని.అది కెప్టెన్‌గా ముందు కు సాగడంలో సహాయపడుతుందని మోర్కెల్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా గడ్డపై బుమ్రాకు అద్భుతమైన రికార్డు ఉంది. ఏడు టెస్టు మ్యాచుల్లో 32 వికెట్లు పడగొట్టాడు. 2018-19, 2020-21 పర్యటనల్లో విజయం సాధించిన తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై భారత జట్టు వరుసగా మూడో సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తోందని తెలిపాడు.

# టాస్కా పోరాట ఫలితంగా వృద్ధుల సంరక్షణ పాలసీ

**సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

కోరుట్ల: తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ పోరాట ఫలితంగా కేంద్రప్రభుత్వం వృద్ధుల సంరక్షణ పాలసీనీ రూపొందించడానికి నిర్ణయించినట్లు టాస్కా రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో "కేంద్రం వృద్ధుల సంరక్షణ పాలసీ, సంక్షేమ చట్టానికి సవరణలు "అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల డివిజన్ అసోసియేషన్ రూపొందించిన సీనియర్ సిటిజెన్ల చట్టం పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఆరుగురు వృద్ధుల కేసుల్లో కొడుకులకు, కోడళ్లకు కౌన్సెలింగ్ చేసి పరిష్కరించారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో 33 జిల్లాల టాస్కా సంఘాల సభ్యులు తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ, సంక్షేమ చట్టానికి కేంద్రం సవరణలు చేయాలని ప్రధాన మంత్రికి లక్షలాది పోస్టు కార్డులు పంపి ఉద్యమ కార్యాచరణ చేపట్టామన్నారు..ఫలితంగా ఈ నెల 16 న కేంద్ర సామాజిక న్యాయ,సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ వృద్ధుల సంరక్షణ పాలసీ ని రూపొందించదానికి కేంద్రం నిర్ణయం తీసుకుందని,అలాగే వృద్ధుల సంరక్షణ చట్టానికి సవరణలు చేస్తామని వెల్లడించారన్నారు.జిల్లాలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవోలు మధుసూదన్,జీవాకర్ రెడ్డి,శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసులను సత్వరం పరిష్కరిస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్ ,కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ, రాజేశ్వర్, గంగారాం, డివిజన్, మండల,గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెటరన్ అథ్లెట్ అఫ్జల్‌కు ఆర్ధిక సాయం

**- రూ.3 లక్షలు అందజేసిన శాట్ చైర్మెన్ శివసేనారెడ్డి**



హైదరాబాద్ : భారత వెటరన్ ఫుట్‌బాల్ ఆటగాడు, 1962 జకర్తా ఆసియా క్రీడల్లో భారత్‌కు బంగారు పతకం సాధించటంలో కీలక భూమిక వహించిన డిఎంకె అఫ్జల్‌కు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) ఆర్థిక సహకారం అందించింది. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అఫ్జల్ కొన్నాండ్లుగా మంచానికి పరిమితం అయ్యారు. అఫ్జల్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న శాట్ చైర్మన్ కే. శివసేనారెడ్డి రూ. 3 లక్షలను వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు.

గోల్కొండలోని అఫ్జల్ నివాసానికి వెళ్లిన శివసేనారెడ్డి ఆర్థిక సహాయం అందజేసి భరోసా కల్పించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన తెలంగాణకు, దేశానికి వన్నె తీసుకొచ్చిన వెటరన్ క్రీడాకారులను ఆదుకునేందుకు శాట్ త్వరలోనే సమగ్ర విధానం తయారు చేస్తుందని శివసేనా రెడ్డి తెలిపారు. శాట్ వీసీ, ఎండీ సోనీ బాలాదేవి, మాజీ క్రీడాకారులు షబ్బీర్ అలీ, విక్టర్ అమల్‌రాజ్, పీఆర్‌వో సురేశ్ కాలేరు కార్యక్రమంలో పాల్గొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించి, అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం, శాట్ చైర్మన్‌కు అఫ్జల్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో ధాన్యం దిగుబడి తగ్గింది

సూర్యాపేట: హుజుర్నగర్ నియోజకవర్గం లోని పాలకవీడులో..మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మంత్రులు కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. వడ్ల కొనుగోలలో మిల్లర్లతో కుమ్మకై దోచుకుంటున్నారు మంత్రులు. కాంగ్రెస్ పార్టీలో కనీసం వ్యవసాయం తెలిసిన మంత్రులు ఉంటే అప్పుడు వాళ్ళకి రైతుల బాధ ఏమిటో తెలిసేదని అన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం ధాన్యం దిగుబడి తగ్గింది. గాలి లెక్కలు దొంగ లెక్కల తో, గొప్పగా కొనుగోలు చేశామంటూ భ్రమలో బతుకుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులు. మా ప్రభుత్వం లో దిగుబడి పెరిగింది, ధాన్యానికి అధిక రేటు వచ్చింది..ఇప్పుడు కనీసం ధర కూడా ఇవ్వడం లెదు. ప్రస్తుతం దిగుబడి తగ్గడంతో పాటు ధాన్యానికి రేటు కూడా తగ్గి రైతులు తీవ్రంగా అప్పులు పాలవుతున్నారు. ఎంత కొనుగోలు చేశారో ఏమిటో ఏ రోజు కా రోజు లెక్కలు ప్రజలకు తెలిసేలా చేయండి ..అప్పుడు కాంగ్రెస్ బాగోతం బయటపడుతుందని అన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా కాళేశ్వరం ప్రాజెక్టు మహా అద్భుతం. కాళేశ్వరం ప్రాజెక్టు కి వచ్చిన నీరు ద్వారానే ప్రాజెక్టు కింద పంట పొలాలకు నీరు అందించడం జరిగింది. బాహుబలి మోటర్లు ఆన్ చేసిన తర్వాతనే ప్రాజెక్టు కింద పంట పొలాలకు నీరు అందింది .

# తిలక్ వర్మ ఏ 3వ ర్యాంక్

**ఐసిసి టి20 ర్యాంకింగ్స్ విడుదల**



దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టి20 ర్యాంకింగ్స్‌లో హైదరాబాద్ యువ స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ సత్తా చాటాడు. ఏకంగా 69 స్థానాలను మెరుగుపరుచుకొని టాప్-3లో నిలిచాడు. ఐసిసి బుధవారం వెల్లడించిన టి20 బ్యాటర్ల జాబితాలో తిలక్ 806 రేటింగ్ పాయింట్లతో 3వ స్థానంలో నిలువగా.. సూర్యకుమార్ యాదవ్ 788రేటింగ్ పాయింట్లతో నాల్గో స్థానంలో ఉన్నాడు. టాప్-10లో ముగ్గురు భారత బ్యాటర్లు చోటు దక్కించుకోగా.. యశస్వి జైస్వాల్(706) 8వ స్థానంలో ఉన్నాడు. టి20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ముగ్గురు టీమిండియా ఆటగాళ్లు చోటు సంపాదించడం ఇదే తొలిసారి. హెడ్(ఆస్ట్రేలియా) 855పాయింట్లతో అగ్రస్థానంలో, సాల్ట్(ఇంగ్లండ్) 828 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు నాలుగు టి20ల సిరీస్‌లో తిలక్ వర్మ రెండు శతకాలతో రాణించడంతో అతని ర్యాంక్ మెరుగైంది. ఈ పర్యటనలో రాణించిన మరో భారత బ్యాటర్ సంజు శాంసన్(598) 22వ స్థానంలో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ పాండ్యా నంబర్ వన్ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఆస్ట్రేలియా ఆటగాడు మార్కస్ స్టోయినిస్ నాలుగో స్థానంలో, శ్రీలంక మాజీ కెప్టెన్ వనిందు హసరంగ ఐదో స్థానంలో నిలిచారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**